జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php
సంపుటి 5 సంచిక 241 హైదరాబాద్, జూన్ 21 మంగళవారం 2022 8 పేజీలు వెల : 5.00

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523

## దేశవ్యాప్త ఆందోళనల మధ్య..
# అగ్నిపథ్ షెడ్యూల్ విడుదల



న్యూఢిల్లీ. ప్రజాపాలన ప్రతినిధి: అగ్నిపథ్‌పై నిరసనాగ్రహాలు కొనసాగుతుండగా ఆర్మీ, నేవీ, వైమానిక దళాల రిక్రూట్‌మెంట్ షెడ్యూల్‌ను స్థూలంగా విడుదలజేశారు. అగ్ని పథ్ పథకాన్ని వెనక్కి తీసుకోడానికి మోడీ ప్రభుత్వం మొండిగా నిరాకరిస్తోంది. పుండు మీద కారం చల్లినట్లు అగ్ని పథ్ స్కీము కింద దరఖాస్తు చేసుకోదలచినవారు ఏ హింసాత్మ నిరసనలోను పాల్గొనబోనని, హింసకు పాల్పడబోనని డిక్లరేషన్ ఇవ్వాల్సి ఉంటుందని రక్షణ మంత్రిత్వ శాఖ ఆదివారం వెల్లడించింది. త్రివిధ దళాలకు చెందిన ఉన్నతాధికారులు ఆదివారం నాడిక్కడ విలేకరులగోష్టిలో నియామక షెడ్యూల్ వివరాలు వెల్లడించారు. విఎయిర్‌ఫోర్స్‌లో 24 నుండి రిక్రూట్‌మెంట్ చేపట్టనున్నట్లు ఇప్పటికే ప్రకటించారు. ఆర్మీలో చేరేందుకు అర్హతలు, నియమ నిబంధనలకు సంబంధించిన అన్ని వివరాలు ఆర్మీ వెబ్‌సైట్‌లో ఉంచినట్లు లెఫ్టినెంట్ జనరల్ సిబి పొన్నప్ప తెలిపారు. ముసాయిదా నోటిఫికేషన్ జూన్21న వెబ్‌సైట్‌లో ఉంచుతారు. తుది నోటిఫికేషన్ జులై1న అన్ని రిక్రూట్‌మెంట్ కార్యాలయాల్లోను పెడతారు. మొదటి బ్యాచ్‌లో 25 వేల మందిని ఈ ఏడాది డిసెంబరు మధ్య నాటికల్లా రిక్రూట్ చేస్తారు, రెండవ బ్యాచ్ కింద 15 వేల మందిని వచ్చే ఏడాది ఫిబ్రవరి మధ్య నాటికల్లా రిక్రూట్ చేసుకోనున్నారు. రిక్రూట్‌మెంట్ కోసం నిర్వహించతలపెట్టిన 83 ర్యాలీలు దేశంలోని అన్ని రాష్ట్రాల్లోను ఉంటాయి. శారీరక, రాత పరీక్షలకు సంబంధించి విధి విధానాలు నిర్దేశిస్తారు. నావికా దళంలో రిక్రూట్‌మెంట్ ప్రక్రియ ఇప్పటికే మొదలైందని, జూన్25 నాటికి ప్రకటన వెలువడుతుందని, నవంబరు21 నాటికి మొదటి బ్యాచ్ అగ్నివీరులు ఐఎన్ఎస్ చిలికాలోని శిక్షణా కేంద్రంలో రిపోర్టు చేస్తారని నావికాదళ వైస్ అడ్మిరల్ దినేష్ కె త్రిపాఠి తెలిపారు. నేవీ ఇప్పుడనుసరిస్తున్న ఆన్‌లైన్ ఎగ్జామ్ పద్ధతినే ఇక ముందు కొనసాగిస్తుందని అన్నారు. ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌లో రిక్రూట్‌మెంట్‌కు సంబంధించి ఎయిర్ మార్షల్ మాట్లాడుతూ, ఈ నెల24 న నోటిఫికేషన్ వెలువడుతుందని, అప్పటి నుంచే రిజిస్ట్రేషన్, ఎన్‌రోల్‌మెంట్ ప్రక్రియ (మిగతా 2లో..)


# అగ్నిపథ్ ఉపసంహరించాలని
# జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ ఆందోళన

## రాష్ట్రపతికి వినతి పత్రం



న్యూఢిల్లీ, ప్రజాపాలన ప్రతినిధి: 'అగ్నిపథ్' పథకాన్ని ఉపసంహరించాల్సిందేనని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ పార్టీ నేతలు రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. 'అగ్నిపథ్'తో పాటు కక్షసాధింపు రాజకీయాలు, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలోకి దూసుకొచ్చిన ఢిల్లీ పోలీసుల ఉదంతం అంశాలపై కూడా వినతిపత్రాలు అందజేశారు. కేంద్ర ప్రభుత్వం కక్షసాధింపు రాజకీయాలకు పాల్పడుతోందని ఆరోపిస్తూ వారం రోజులుగా ఆందోళనలు చేస్తున్న కాంగ్రెస్, గత రెండు రోజులుగా 'అగ్నిపథ్' అంశాన్ని తమ ఎజెండాలో చేర్చుకుంది. సోమవారం ఉదయం న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ నేతలు భారీ నిరసన ప్రదర్శన చేపట్టారు. రాహుల్ గాంధీకి ఈడీ సమన్లు జారీ చేసి విచారణకు పిలవడాన్ని నిరసిస్తూ ప్లకార్డులు చేతబట్టి నినాదాలు చేశారు. అలాగే 'అగ్నిపథ్' పథకానికి వ్యతిరేకంగానూ గళమెత్తారు. ఈ క్రమంలో పరిమిత సంఖ్యలో నేతలు, కార్యకర్తలు ధర్నాలో పాల్గొంటారని పోలీసుల వద్ద అనుమతి తీసుకోగా, అంతకంటే ఎక్కువ మంది జంతర్ మంతర్ చేరుకోవడంతో ఉద్రిక్తత చోటుచేసుకుంది. అందరినీ ధర్నా ప్రదేశానికి పోలీసులు అనుమతించకపోవడంతో పోలీసులకు, కార్యాకర్తలకు మధ్య వాగ్వాదం, తోపులాట చోటుచేసుకుంది. ఇక్కడ జరిగిన నిరసన ప్రదర్శనకు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ సహా సీనియర్ నేతలు, పార్టీ ఎంపీలు హాజరయ్యారు. తెలుగు రాష్ట్రాల నుంచి ఎంపీలు రేవంత్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు జేడీ శీలం, వంశీచంద్ రెడ్డి తదితరులు ధర్నాలో పాల్గొన్నారు. శ్రీలంకలో పవర్ ప్రాజెక్టు వ్యవహారంలో ప్రధానిపై వచ్చిన ఆరోపణల నుంచి (మిగతా 2లో..)

# ఉద్యోగులు పరస్పర బదిలీలకు ప్రభుత్వం ఆమోదం



హైదరాబాద్, ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్రంలో ఉద్యోగులు, ఉపాధ్యాయుల పరస్పర బదిలీలకు తెలంగాణ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ నేపథ్యంలో ఉద్యోగులు, ఉపాధ్యాయుల పరస్పర బదిలీలకు సంబంధించి విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తన కార్యాలయంలో సంబంధిత అధికారులతో సమావేశమై చర్చించారు. పరస్పర బదిలీలకు సంబంధించిన ఉత్తర్వులను వెంటనే జారీ చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల 2,558 మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ప్రయోజనం కలగనుందని మంత్రి సబితా ఇంద్రారెడ్డి స్పష్టం చేశారు.

# అగ్నిపథ్‌పై నేడు త్రివిధ దళాధిపతులతో మోదీ భేటీ!



న్యూఢిల్లీ, ప్రజాపాలన ప్రతినిధి:అగ్నిపథ్ పథకంపై కొనసాగుతున్న వివాదం మధ్య ప్రధాని నరేంద్ర మోదీ జూన్ 21న ఆర్మీ, నేవీ మరియు ఎయిర్ ఫోర్స్ త్రివిధ దళాల అధిపతులతో భేటీ కానున్నారు. ఈ క్రమంలో త్రివిధ దళాల అధిపతులు ప్రత్యేకంగా ప్రధానిని కలవనున్నారు. నేవీ చీఫ్ అడ్మిరల్ ఆర్ హరికుమార్ ముందుగా ప్రధాని మోదీని కలుస్తారని ప్రభుత్వ ఉన్నత వర్గాలు తెలిపాయి. కొత్త సైనిక పథకం కింద అగ్నివీర్‌ల రిక్రూట్ మెంట్‌ను ప్రారంభించేం దుకు మూడు సర్వీసులు ఇప్పటికే నోటిఫికేషన్‌లు కూడా జారీ చేశాయి.ఆర్మీ జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం.. దరఖాస్తుదారుల ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ వచ్చే నెలలో ప్రారంభమవుతుంది. ఇండియన్ ఆర్మీలో అగ్నివీర్స్ ప్రత్యేక ర్యాంక్‌ను ఏర్పరుస్తారని, ఇది ప్రస్తుతం ఉన్న ఇతర ర్యాంక్‌ల కంటే భిన్నంగా ఉంటుందని సైన్యం తెలిపింది. 4 సంవత్సరాల సేవా వ్యవధిలో పొందిన రహస్య సమాచారాన్ని బహిర్గతం చేయకుండా కూడా వారికి నిషేధం ఉంటుంది.ఇక.. మూడు సర్వీసుల అధికారులు ఆదివారం కొత్త పాలసీ కింద అగ్నివీరుల నవోదుకు సంబంధించిన విస్తృత షెడ్యూల్‌ను అందించిన తర్వాత ఈ పరిణామం చోటు చేసుకుంది. అగ్నిపథ్ పథకం కింద ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీలు ఆగస్టు, సెప్టెంబర్ మరియు అక్టోబర్‌లలో భారతదేశం అంతటా నిర్వహించనున్నారు. 25వేల మంది సిబ్బందితో కూడిన మొదటి బ్యాచ్ డిసెంబర్ మొదటి, రెండో వారంలో శిక్షణా కార్యక్రమంలో చేరుతుందని లెఫ్టినెంట్ జనరల్ పొనప్ప తెలిపారు.కాగా, 40వేల మంది సిబ్బందిని ఎంపిక చేసేందుకు దేశవ్యాప్తంగా మొత్తం 83 రిక్రూట్‌మెంట్ ర్యాలీలు నిర్వహించాలని ఆర్మీ యోచిస్తోంది. సైనిక వ్యవహారాల శాఖ అదనపు కార్యదర్శి లెఫ్టినెంట్ జనరల్ అనిల్?పురి మాట్లాడుతూ.. కాల్పులు, హింసకు పాల్పడిన యువకులు ఎవరినైనా తీసుకోవడానికిక ముందు పోలీసు వెరిఫికేషన్ ప్రక్రియ ఉంటుంది కాబట్టి వారు మూడు సర్వీసుల్లో చేరే అవకాశం లేకుండా పోతోందన్నారు.

# సికింద్రాబాద్ దాడి ఘటనలో దర్యాప్తు ముమ్మరం




హైదరాబాద్/సికింద్రాబాద్, ప్రజాపాలన ప్రతినిధి:సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పై దాడి ఘటనలో దర్యాప్తు కొనసాగుతోందని రైల్వే ఎస్పీ అనురాధ తెలిపారు. ఆందోళనల టైమ్ లో 45 మందిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నామని, 44 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. ఇప్పటి వరకు మొత్తం 46 మందిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించామని వెల్లడించారు. నిందితులపై వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశామని పేర్కొన్నారు. ఆదివారం అనురాధ మీడియాతో మాట్లాడారు. ఈ కేసును హైదరాబాద్ సిటీ పోలీసులకు ట్రాన్స్ ఫర్ చేసినట్లు ఆమె తెలిపారు. ఇక నుంచి స్టేట్ పోలీసులే విచారణ కొనసాగిస్తారని చెప్పారు. "ఆందోళనకారులు ఈస్ట్ కోస్ట్, దానాపూర్? ఎక్స్ ప్రెస్?లో స్టేషన్?కు వచ్చారు. శుక్రవారం ఉదయం 8:56 గంటల సమయంలో 300 మంది స్టేషన్లోకి చొరబడ్డారు. అగ్నిపథ్ పథకానికి వ్యతిరేకంగా ఆందోళనకు దిగారు. ఆ సమయంలో వందలాది మంది అక్కడికి చేరుకున్నారు. వాళ్లంతా కర్రలు, రాడ్లతో విధ్వంసం సృష్టించారు. ఆర్పీఎఫ్ పోలీసులపై రాళ్లతో దాడి చేశారు. పెట్రోల్ పోసి కోచ్?కు నిప్పంటించారు. ఆ టైమ్ లో కాజీపేట్ నుంచి వచ్చిన రైలులో 4వేల లీటర్ల హెచ్ఎస్‌డీ ఆయిల్, మరో రెండు లోకో ఇంజన్లలో 3వేల లీటర్ల ట్రాన్స్‌ఫర్మర్ ఆయిల్ ఉంది. వాటికి మంటలు అంటుకొని ఉంటే పెద్ద ప్రమాదం జరిగేది. ఈ ఘటనలో మొత్తం 30 కోచ్‌లు ధ్వంసమయ్యాయి. దాదాపు రూ.20 కోట్ల ఆస్తి నష్టం జరిగింది. ఈ దాడిలో మొత్తం 1,500 నుంచి 2 వేల మంది పాల్గొన్నారు" అని వివరించారు. దాడిలో పాల్గొన్న వారందరూ రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన వారేనని, వేరే రాష్ట్రాల వారెవరూ లేరన్నారు.



## ఆరోగ్యం కోసం యోగా తప్పనిసరి: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్, ప్రజాపాలన ప్రతినిధి:: ఆరోగ్యంగా ఉండేందుకు యోగా తప్పనిసరిగా చేయాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. (మిగతా 2లో..)

# దుష్ట పథకం అగ్నిపథ్‌ని రద్దు చేయాలి..
## యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలి: మావోయిస్టు నేత జగన్



హైదరాబాద్, ప్రజాపాలన ప్రతినిధి:అగ్నిపథ్‌ని వ్యతిరేకిస్తూ చేపట్టిన నిరసన ఉద్యమంపై పోలీసుల కాల్పులను ఖండించారు మావోయిస్టు పార్టీ నేత జగన్. ఈమేరకు ఆయన సోమవారం మీడియాకు లేఖ విడుదల చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలతోనే ఆర్మీ ఉద్యోగ అభ్యర్థులు ఆందోళనకు గురయ్యారని, వారి భవిష్యత్ ఆగమైతుందన్న ఆలోచనతోనే ఆగ్రహానికి గురయ్యారని మావోయిస్టు తెలంగాణ రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి జగన్ ఆ లేఖలో పేర్కొన్నారు.ఈ క్రమంలోనే సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో విధ్వంసం జరిగిందని, కావాలనే వాళ్లు అట్లా (మిగతా 2లో..)

AMBEDKAR RAJANEETHI MOVEMENT INDIA
జై భీమ్
పూలే, అంబేడ్కర్ చెప్పినట్లుగా అత్యధిక జనాభా ఉన్న మనం రాష్ట్రాన్ని పరిపాలించాలి.
గడచిన 74 సంవత్సరాలు పాలకులు మనల్ని రిప్రజెంటేషన్‌ల ద్వారా అడుక్కునేటట్లు చేశారు.
ఈ సంప్రదాయానికి చరమగీతం పాడి, మన రాష్ట్రాన్ని మనమే పాలించే విధంగా తయారవ్వాలి.
మన ఏకైక లక్ష్యం బహుజన రాజ్యాధికారం మాత్రమే కావాలి
పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి

## పెద్దపల్లిలో ఇద్దరు ఎవరికి వారే

కరీంనగర్, జూన్ 20, :పెద్దపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీలో గ్రూపుల బెడద కిందిస్థాయి కార్యకర్తలకు ఇబ్బందులు తెచ్చి పెడుతోందట. గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ ఎమ్మెల్యే విజయ రమణారావు, ఓదెలు జడ్పీటీసీ గంటా రాములు మధ్య విభేదాలు తారాస్థాయికి చేరాయి. రెండు గ్రూపులుగా విడిపోయి పార్టీ వేరు కుంపటి పెట్టేశారు. దీంతో ఎవరి వైపు వెళ్లాలో కాంగ్రెస్ శ్రేణులకు అర్థం కావడం లేదట.రాజకీయంగా విజయ రమణారావు, రాములు ఇద్దరు గురు శిష్యులు. గతంలో టీడీపీ ఉన్నవాళ్లే. మారిన రాజకీయ సమీకరణాలతో టీడీపీని వీడి కాంగ్రెస్ కండువా కప్పుకొన్నారు. వచ్చే ఎన్నికల్లో పోటీ చేయాలని ఇద్దరూ ఉబలాట పడుతుండటంతో ఒకరంటే ఒకరికి గిట్టడం లేదు. పెద్దపల్లి కాంగ్రెస్ ఇంఛార్జ్‌గా విజయ రమణారావు ఉన్నప్పటికీ పార్టీలో తనకున్న పరిచయాల ఆధారంగా పావులు కదుపుతున్నారట రాములు. దీంతో ఆయనపై విజయ రమణారావు, డీసీసీ అధ్యక్షుడు కొమురయ్యలు కారాలు మిరియాలు నూరుతున్నారట. పార్టీ లైన్ దాటి రాములు పనిచేస్తున్నారని పార్టీ పెద్దలకు ఫిర్యాదు చేసినట్టు తెలుస్తోంది.పెద్దపల్లిలో గంటా రాములు చేపడుతున్న పార్టీ కార్యక్రమాలకు మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు హాజరవుతున్నారు. దీంతో రాములు వెనక శ్రీరాములు ఉన్నట్టు ఓపెన్ టాక్. కాంగ్రెస్ ఎమ్మెల్యేనే హాజరైనప్పుడు తన కార్యక్రమాలకు పార్టీకి వ్యతిరేకమని ఎలా చెబుతారని రాములు ప్రశ్నిస్తున్నారు. పెద్దపల్లిలో బీసీ సామాజికవర్గం ఓటర్లు ఎక్కువగా ఉన్నారని.. అదే సామాజికవర్గానికి చెందిన తనకే టికెట్ వస్తుందని రాములు చెబుతున్నారట. అయితే మాజీ ఎమ్మెల్యేగా పెద్దపల్లి గురించి పూర్తి అవగాహన తనకే ఉందని.. పార్టీ గుడ్‌లుక్స్ సైతం తనపైనే ఉన్నాయని విజయ రమణారావు వ్యాఖ్యానిస్తున్నారట.పెద్దపల్లిలో కాంగ్రెస్ కేడర్ బలంగానే ఉందన్నది పార్టీ నేతల మాట. కానీ.. విజయ రమణారావు, గంటా రాముల మధ్య నెలకొన్న ఆధిపత్యపోరు కారణంగా శ్రేణులు డీలా పడుతున్నాయట. ఇద్దరూ ఒకప్పుడు పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి అనుచరులే కావడంతో ఎవరికి ఏం చెప్పాలో పాలుపోవడం లేదని జిల్లా నేతలు అంతరంగిక సమావేశాల్లో కామెంట్స్ చేస్తున్నారట. సుల్తానాబాద్ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని.. ఓదేల మండలానికి చెందిన గంటా రాములు టికెట్ రాకపోతే పార్టీ మారి అయినా బరిలో ఉంటానని అనుచరులకు స్పష్టం చేస్తున్నారట రాములు. ఈ విషయం తెలిసినప్పటి నుంచి పెద్దపల్లి కాంగ్రెస్ రాజకీయం హీట్ పెరుగుతోంది. మరి.. ఈ సమస్యను పార్టీ పెద్దలు ఎలా పరిష్కరిస్తారో చూడాలి.

## ఐ మార్క్ సంగారెడ్డి బ్రాంచ్ మే 11న ప్రారంభం...

సంగారెడ్డి (ప్రజాపాలన ప్రతినిధి ):ప్రముఖ కంపెనీ ఐ మార్క్ డెవలపర్స్ తన నూతన బ్రాంచ్ ను సంగారెడ్డి లో మే 11 న మధ్యాహ్నం 3 గంటల 5 నిముషాలకు ప్రారంభించనున్నట్లు యాజమాన్యం తెలిపింది. ఈ కార్యక్రమానికి మాజీ ఉప ముఖ్యమంత్రి. దామోదర్ రాజానర్సింహా. ముఖ్యఅతిథులుగా ఎ.వెంకట్ రెడ్డి ఐ మార్క్ సి ఎం డి, శ్రీ రాము పసుమర్తి , చంది. శ్రీనివాస్ గౌడ్. తదితరులు హాజరవుతున్నట్లు, ఈ కార్యక్రమం లో అందరూ తప్పనిసరిగా పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

## అగ్నిపథ్ ఉపసంహరించాలని జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ ఆందోళన

(మొదటి పేజీ తరువాయి)

దృష్టి మళ్లించేందుకే లేని కేసు తిరగదోడి రాహుల్ గాంధీని ఈడీ విచారణ పేరుతో వేధిస్తున్నారని ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆరోపించారు. మరోవైపు 'అగ్నిపథ్' పథకం ద్వారా దేశ యువతను బీజేపీ వంచిస్తోందని, నాలుగేళ్ల తర్వాత వారంతా సెక్యూరిటీ గార్డులుగా, వంటవాళ్లుగా పనిచేస్తారంటూ సైన్యాన్ని అవమానిస్తోందని కాంగ్రెస్ నేతలు మండిపడ్డారు.

## దుష్ట పథకం అగ్నిపథ్‌ని రద్దు చేయాలి..

(మొదటి పేజీ తరువాయి)

చేయలేదన్నారు మావోయిస్టు నేత జగన్. ఇక.. ఆందోళనాకారులపై కాల్పులు జరిపిన పోలీసులపై హత్యా నేరం కింది కేసులు నమోదు చేయాలన్నారు. అగ్నిపథ్ పథకాన్ని బేషరతుగా రద్దు చేసి, యధావిధిగా ఆర్మీ రిక్రూట్‌మెంట్ చేపట్టాలని సూచించారు.పోలీసు కాల్పుల్లో చనిపోయిన రాకేష్ కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వారి కుటుంబంలో ఒకరికి జాబ్ ఇవ్వాలని, గాయపడ్డ వారందరికీ ప్రభుత్వమే మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. అంతేకాకుండా వెంటనే దేశంలో ఉన్న ఉద్యోగ ఖాళీలను భర్తీ చేసే విధంగా నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## దేశవ్యాప్త ఆందోళనల మధ్య.. అగ్నిపథ్ షెడ్యూల్ విడుదల

(మొదటి పేజీ తరువాయి)

ఆన్‌లైన్‌లో మొదలవుతుందని అన్నారు. డిసెంబరు30 కల్లా మొదటి బ్యాచ్ శిక్షణ మొదలవుతుందని ఆయన తెలిపారు. మిలిటరీ వ్యవహారాల విభాగం అదనపు కార్యదర్శి లెఫ్టినెంట్ జనరల్ అనిల్ పురి మాట్లాడుతూ సాయుధ బలగాల్లో క్రమశిక్షణా రాహిత్యాన్ని సహించబోమన్నారు. అగ్నిపథ్‌లో చేరే ప్రతి ఒక్కరి నుంచి తాము ఎటువంటి ఆందోళనలు, విధ్వంసంలో పాల్గొనబోమన్న హామీ పత్రాన్ని తీసుకుంటామని అన్నారు.

**అగ్నిపథ్ వివాదంలో 35 వాట్సాప్ గ్రూపులపై నిషేధం**

న్యూఢిల్లీ : అగ్నిపథ్ మిలటరీ రిక్రూట్‌మెంట్ పథకంపై నకిలీ వార్తలు ప్రసారం చేస్తున్నాయనే ఆరోపణలతో 35కు పైగా వాట్సాప్ గ్రూపులపై కేంద్ర ప్రభుత్వం ఆదివారం నిషేధం విధించింది. కొన్ని రోజుల నుంచి అగ్నిపథ్‌కు వ్యతిరేకంగా దేశంలో అనేక ప్రాంతాల్లో ఆందోళనలు జరుగుతున్న నేపథ్యంలో కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది

### ఆరోగ్యం కోసం యోగా తప్పనిసరి: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

పరేడ్ గ్రౌండ్స్‌లో యోగా దినోత్సవ ఏర్పాట్లను కిషన్ రెడ్డి పరిశీలించారు. తమ ఆదాయంలో 30 శాతాన్ని ప్రజలు వైద్యం కోసం ఖర్చు చేస్తున్నారని తెలిపారు. యోగాను అందరూ అలవరుచుకోవాలని, పాఠశాలల్లో యోగాను తప్పనిసరి చేయాలని సూచించారు. ప్రపంచవ్యాప్తంగా 200 దేశాలు యోగా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నాయని, రేపు ఉదయం 5.30 గంటలకు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ నిర్వహించే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప రాష్ట్రపతి వెంకయ్యానాయుడు హాజరవుతున్నారని చెప్పారు. అలాగే మైసూర్‌లో ప్రధాని మోదీ.. కోయంబత్తూరులో రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పాల్గొంటున్నారని తెలిపారు.

## సిపిఎంలో ప్రాణం పోయే వరకు నిలబడిన మహా పోరాటయోధుడు కృష్ణయ్య

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు



బోనకల్ , జూన్ 20 ప్రజాపాలన ప్రతినిధి: మండల పరిధిలోని రావినూతల గ్రామంలో ఇటీవల మరణించిన సిపిఎం సీనియర్ నాయకుడు మరీదు కృష్ణయ్య సంతాప సభ సిపిఎం రావినూతల గ్రామ కమిటీ కన్వీనర్ గుగులోతు పంతు అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సభకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింతలచెరువు కోటేశ్వరరావు, మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు, మధిర రూరల్ మండల కార్యదర్శి మంద సైదులు కృష్ణయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పోతినేని సుదర్శన్ రావు, పొన్నం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రావినూతల గ్రామంలో సిపిఎం అభివృద్ధికి, ప్రధానంగా గీత కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై సుదీర్ఘమైన పోరాటాలు నిర్వహించాడని కొనియాడారు. కాంగ్రెస్ నాయకులు సిపిఎం ను అణచివేసేందుకు అనేక ప్రయత్నాలు చేశారని, కృష్ణయ్య మాత్రం మొక్కవోని ధైర్యంతో ముందుకు సాగారని అన్నారు. సిపిఎం ప్రధాన ఆయు పట్టు గా ఉన్న గీత కార్మికుల పై అనేక రకాలుగా దాడులు చేశారని అయినా గీత కార్మికుల కు అండగా ఉన్నాడని కొనియాడారు. చివరకు గీత కార్మికుల జీవనాధారమైన తాటి, ఈత చెట్లను నరికి, మోతాదులను కాలబెట్టినా వేరవకుండా సిపిఎం జెండా పట్టుకొని నికరంగా ప్రాణం పోయేంతవరకు నిలబడిన మహా పోరాటయోధుడు కృష్ణయ్య అని కొనియాడారు. వ్యవసాయ పొలాలకు సాగర్ నీటిని రాకుండా కాలవలు పూడ్చినా భయపడకుండా ఎదురొడ్డి నిలబడిన ధైర్యవంతుడు కృష్ణయ్య అన్నారు. తొలితరం నాయకుడుగా ఉన్న కృష్ణయ్య తో తాను సిపిఎం ప్రారంభంలో కలిసి పని చేశానని ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. రావినూతల లో దొంగతనం కేసులో కాంగ్రెస్ పార్టీకి చెందిన భూస్వాములు మల మల లాడే కాలే నీటిలో చేయి పెట్టాలని, కాలితే దొంగతనం చేసినట్లు, చేయి కాలకపోతే దొంగతనం చేయనట్లుని శిక్ష విధిస్తే ఆ శిక్షణ కు వ్యతిరేకంగా ధైర్యంగా ఎదుర్కొని నిలబడిన యోధుడు కృష్ణయ్య అన్నారు. ఎన్ని సమస్యలు, ఎన్ని నిర్బంధాలు ఎదురైనా సిపిఎం జెండా వదలకుండా కష్టజీవులకు అండ సిపిఎం జెండా మాత్రమేనని చాటిచెప్పిన గొప్ప నాయకుడు కృష్ణయ్య అన్నారు. బిజెపి ప్రభుత్వం అగ్నిపథ్ అనే పథకాన్ని తీసుకు వచ్చి దేశాన్ని, రక్షణ వ్యవస్థ ను నాశనం చేస్తుందని విమర్శించారు. రక్షణ రంగంలో కాంట్రాక్ట్ పద్ధతిలో సైనికులను తీసుకుంటే అది దేశానికే ప్రమాదకరమని, వెంటనే అగ్నిపథ్ ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని ప్రకటించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఎన్ని కోట్లు ఉద్యోగాలు ఇచ్చారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లో ప్రభుత్వ వైఫల్యం, నిర్లక్ష్యం వాళ్లే ఆ సంఘటన జరిగిందని, ఈ సంఘటన కు బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే అన్నారు. సామరస్యంగా పరిష్కారం చేయవలసిన సమస్యలను పాలకుల జటిలం చేస్తున్నాయని విమర్శించారు. ప్రస్తుత సమాజానికి కృష్ణయ్య లాంటి వ్యక్తి ఎంతో అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు ఎర్రగాని కోటయ్య, సిపిఎం రావినూతల శాఖా కార్యదర్శులు మందా వీరభద్రం, కొంగర భూషయ్య, మాజీ ఎంపిటిసి గండు సైదులు, సిఐటియు మండల కన్వీనర్ బోయినపల్లి వీరబాబు ,నవ తెలంగాణ జాబ్ వర్కర్ బుక్యా కృష్ణ, సిపిఎం మండల కమిటీ సభ్యులు బంధం శ్రీనివాసరావు, గూగులోతు నరేష్, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు చెడే వెంకటేశ్వరరావు, సిపిఎం నాయకులు దొండపాటి సత్యనారాయణ, కొమ్మినేని పిచ్చయ్య, బూర్గుల అప్పాచారి, పిల్లలమర్రి వెంకట అప్పారావు, ఏసుపోగు బాబు, పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు మరీదు పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ భారతి హొళ్ళికేరి



మంచిర్యాల బ్యూరో, జూన్ 20, ప్రజాపాలన : ప్రజావాణి లో అందిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి సత్వరమే పరిస్కరించాలని జిల్లా కలెక్టర్ భారతి హొళికేరి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి పట్టణంలోని రైల్వే రడగంబాలబస్తీకి చెందిన జిల్లు రవీందర్ తాను బి.టెక్. పూర్తి చేశానని, తనకు ఉపాధి అవకాశం కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణానికి చెందిన నల్ల రమేష్ తన దరఖాస్తులో తనకు తిమ్మాపూర్ శివారులో ఉన్న భూమి కొంత భాగం రోడ్డు విస్తరణలో పోయిందని, ఆ భూమికి సంబంధించి పరిహారం ఇప్పించాలని కోరారు. హాజీపూర్ మండలం ముల్కల్ల గ్రామానికి చెందిన దర్వాజ వెంకటస్వామి తనకు ముల్కల్ల శివారులో భూమి ఉందని, ఇందు నిమిత్తం ధరణి పోర్టల్లో ఆన్లైన్ స్లాట్ బుక్ చేసుకున్నానని, ఆ సమయంలో భూమి విస్తీర్ణం తప్పుగా చూపుతున్నందున బుక్ చేసుకున్న స్లాట్ను రద్దు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మందమర్రి మండలం అమరవాది గ్రామానికి చెందిన రొడ్డ మల్లేష్ తనకు అమరవాది శివారులో భూమి ఉందని, ఇట్టి భూమిని ఆన్లైన్లో నమోదు చేసి పట్టాదారు పాస్ పుస్తకము మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. జన్నారం మండలం మహ్మదాబాద్ గ్రామానికి చెందిన జాడి దుర్గయ్య తనకు గల చింతగూడ గ్రామ శివారులోని భూమిలో సాగు చేసుకుంటూ జీవించేవాడినని, ఇట్టి భూమిలోకి కొంత మంది దౌర్జన్యంగా రాగా కోర్టులో కేసు నమోదు చేయడం జరిగిందని, కేసు కొనసాగుతుండగా వారు భూమిలోకి ప్రవేశించి నేను సాగు చేసిన పంట కోస్తున్నారని, ఈ విషయంపై తగు చర్యలు తీసుకోవాలని న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. వేమనపల్లి మండలం సూరారం గ్రామానికి చెందిన అలం మొండి తన కుటుంబం గత 25 సం?లుగా సూరారం గ్రామ శివారులోని తమ భూమిలో సాగు చేసుకుంటూ జీవిస్తుండగా ఇట్టి భూమిలో స్థానిక నాయకులు వ్యక్తిగత కక్షతో ప్రభుత్వం ద్వారా మంజూరైన క్రీడా ప్రాంగణంను ఏర్పాటు చేయుటకు ప్రయత్నిస్తున్నారని, ఈ విషయమై తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. అంతకు ముందు మందమర్రి మండలంలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిస్తున్న దరఖాస్తులపై ఆయా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి పరిష్కారం దిశగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గుర్రుగా.. కాంగ్రెస్ సీనియర్లు

హైదరాబాద్, జూన్ 20, :టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి వ్యవహారం కాంగ్రెస్‌లో కాక రేపుతున్నది. ఇటీవల నిర్వహించిన చింతన్ శిబిర్‌లో చేసిన తీర్మానాలను ఆయన పట్టించుకోవడం లేదు. దీంతో పార్టీ సీనియర్లలో వ్యతిరేకత పెరుగుతున్నది. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు పదవులు అనుభవించి, ఆ తర్వాత పార్టీని విడినవారిని తిరిగి పార్టీలోకి తీసుకోకూడదని రాజకీయ అంశాలపై వేసిన కమిటీ ప్రతిపాదించి సీఎల్పీ నేత భట్టి విక్రమార్క నేతృత్వంలో జరిపిన చింతన్ శిబిర్‌లో ప్రతిపాదించింది. పార్టీ దానిని అక్కడే ఏకగ్రీవంగా ఆమోదించింది. ఇదే తీర్మానాన్ని అటు ఏఐసీసీకి కూడా పంపించారు. ఆ సమయంలో రేవంత్ రెడ్డి విదేశాల్లో ఉన్న విషయం తెలిసిందే. అయితే ఇటీవల రేవంత్ కాంగ్రెస్‌ను వీడిన ఒక్కొక్కరితో మాట్లాడి తిరిగి పార్టీలోకి ఆహ్వానిస్తున్నారు. దీంతో సీనియర్లకు మింగుడు పడటం లేదు.కాంగ్రెస్‌లో పాత వాళ్లకే టికెట్ ఇస్తామని, ఇప్పటి నుంచే నియోజకవర్గాల్లో తిరగాలని ఏఐసీసీ నుంచి మొదలుకుని టీపీసీసీ వరకు సంకేతాలిచ్చింది. ఇదే అంశాన్ని కీలకంగా తీసుకుని చింతన్ శిబిర్‌లో కూడా చేర్చారు. ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్‌లో చేరుతున్న వారికి వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ ఇవ్వరాదని, పార్టీని వీడినవారిని కూడా ఇలాంటి సమయంలో పార్టీకిలోకి తీసుకోరాదని తీర్మానించారు. కానీ, ప్రస్తుతం గతంలో పార్టీని వీడిన వారితో రాయబేరాలు సాగుతున్నాయి. కాంగ్రెస్ సీనియర్ నేత, సీఎల్పీ మాజీ నేత పీజేఆర్ మరణం తర్వాత కాంగ్రెస్ పార్టీ ఆయన కుటుంబానికి ప్రాధాన్యత ఇచ్చింది. పీజేఆర్ సెగ్మెంట్ ఖైరతాబాద్ నుంచి ఆయన తనయుడు విష్ణువర్ధన్ రెడ్డికి టికెట్ ఇచ్చింది. ఆయన ఆ ఉపఎన్నికలో గెలిచారు. ఆ తర్వాత ఓటమిపాల య్యారు. ఇదే సందర్భంలో నియోజకవర్గాల పునర్విభజన జరిగింది. దీంతో ఖైరతాబాద్ సెగ్మెంట్ నుంచి విష్ణువర్ధన్ రెడ్డి జూబ్లీహిల్స్‌కు వెళ్లారు. ఖైరతాబాద్ నుంచి ఏఐసీసీ అధికార ప్రతినిధి దాసోజు శ్రవణ్ పోటీకి దిగారు. ఇప్పటికీ ఆయనే ఇక్కడ ఇన్‌చార్జిగా ఉన్నారు. అయితే, అంతకు ముందు పీజేఆర్ కూతురు విజయారెడ్డి టీఆర్ఎస్ గూటికి వెళ్లారు. విష్ణువర్ధన్ రెడ్డి కాంగ్రెస్‌లోనే ఉన్నా.. రాజకీయాల్లో తగ్గారు. కనీసం పార్టీ కార్యక్రమాల్లో కూడా పాల్గొనడం లేదు. రాహుల్ సభకు కూడా దూరంగానే ఉన్నారు. టీపీసీసీ చీఫ్‌గా నియామకం తర్వాత రేవంత్ రెడ్డి స్వయంగా విష్ణు ఇంటికి వెళ్లి కలిశారు. అయినా దూరంగానే ఉంటూ వస్తున్నారు. అటు ఖైరతాబాద్ డివిజన్ నుంచి విజయారెడ్డి కార్పొరేటర్‌గా రెండుసార్లు గెలిచారు. ఇటీవల మేయర్ స్థానాన్ని ఆశించారు. అంతకు ముందు ఖైరతాబాద్ నియోజకవర్గం నుంచి టికెట్ కూడా ఆశించారు. కానీ దక్కలేదు. ఇప్పుడు అనూహ్యంగా తిరిగి కాంగ్రెస్ గూటికి చేరుతున్నారు. పార్టీ మారడంలో ప్రధాన డిమాండ్ ఉన్నట్టు తెలుస్తున్నది. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఖైరతాబాద్ సెగ్మెంట్ టికెట్ ఇవ్వాలని కోరినట్లు సమాచారం. దానికి టీపీసీసీ నుంచి కొంత అనుకూలత ఉండటంతో.. ఈ నెల 23న పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు.రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కాంగ్రెస్ పార్టీకి ఇదే పరిస్థితి నెలకొంది. మహబూబ్ నగర్ నుంచి ఎర్ర శేఖర్ పార్టీలో చేరుతున్నట్లుగా ప్రకటించారు. కానీ, అక్కడ ఓబెదుల్లా కొత్వాల్ పార్టీ అభ్యర్థిగా ఉన్నారు. దీంతో ఆయనకు టికెట్ ఇవ్వడంపై సందిగ్ధం నెలకొంది. ఎర్ర శేఖర్‌కు రేవంత్ రెడ్డి అండగా ఉంటున్నారు. మహబూబ్?నగర్ నుంచి కాకుంటే జడ్చర్ల నుంచి అవకాశం కల్పిస్తామనే భరోసా ఇచ్చారని పార్టీ వర్గాల్లో చర్చ. కాగా జడ్చర్లలో ఈసారి మల్లు రవికి చెక్ పెట్టినట్లేనని తెలుస్తోంది. వాస్తవంగా మల్లు రవి ముందు నుంచీ రేవంత్‌కు అండగా ఉంటున్నారు. కానీ, అక్కడి టికెట్ కోసం రేవంత్ బంధువు అనిరుధ్ రెడ్డి, ఎర్ర శేఖర్ లు ఆశలు పెట్టుకున్నారు. ఇదే సమయంలో అదే జిల్లాకు చెందిన ఓ ఎంపీ సోదరుడి తనయుడు కూడా టికెట్ ఇస్తే కాంగ్రెస్‌లో చేరుతానంటూ ఆఫర్ ఇస్తున్నట్లు ప్రచారం. అదేవిధంగా నారాయణపేట నియోజకవర్గంలో శివ కుమార్ రెడ్డి ఉండగా.. మరొకరిని తెరపైకి తీసుకువస్తున్నారు. మరోవైపు అప్పుడో, ఇప్పుడో పార్టీ మారేందుకు సిద్ధపడుతున్న మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు కూడా కాంగ్రెస్ వైపు చూస్తున్నా.. అక్కడ రేవంత్ వర్గం మరొకరిని ఎంకరేజ్ చేస్తుందనే విమర్శలున్నాయి. దీంతో ఆయన వెనకాముందాడుతున్నారు.పలు నియోజకవర్గాల్లోని టీఆర్ఎస్ ద్వితీయ శ్రేణి నేతలు కూడా కాంగ్రెస్ వైపు చేస్తున్నట్లు తెలుస్తోంది. కానీ, టికెట్లపై హామీ రాకపోవడంతో వెనకాముందాడుతున్నట్లు చెప్తున్నారు. అయితే, రేవంత్ రెడ్డి నుంచి మాత్రం టికెట్‌పై కొంత హామీ ఇస్తున్నప్పటికీ.. సీనియర్లు మాత్రం ఒప్పుకోవడం లేదంటున్నారు. గతంలో డీఎస్, ఆయన తనయుడు సంజయ్‌తో భేటీ కావడం, కాంగ్రెస్‌ను వీడిపోయిన వారి దగ్గరకు వెళ్లి రావడం మాత్రమే కాకుండా.. కొన్ని నియోజకవర్గాల్లో కొత్త వారిని రేవంత్ రెడ్డి తెరపైకి తీసుకువస్తున్నారని పార్టీ సీనియర్లలో కొంత అసంతృప్తి వ్యక్తమవుతోంది. హుజూరాబాద్‌లో బల్మూరి వెంకట్, గోషామహల్‌లో మెట్టు సాయికుమార్, నకిరేకల్‌లో ప్రీతం, జనగామలో కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, భూపాలపల్లిలో గండ్ర సత్యనారాయణ, నర్సంపేటలో దొంతి మాధవరెడ్డి, జడ్చర్లలో అనిరుధ్ రెడ్డి, ఖైరతాబాద్‌లో సమీప బంధువు రోహన్ రెడ్డి, కొల్లాపూర్ నుంచి జగదీశ్వర్, అభిలాష్?రావు, మహబూబ్ నగర్ నుంచి వెంకటేష్, సంజీవ్, చెన్నూరులో నల్లాల ఓదెలు, నిజామాబాద్‌లో మహేశ్ కుమార్, కామారెడ్డిలో అజారుద్దీన్, కుత్బుల్లాపూర్ నుంచి కొలన్ హన్మంతరెడ్డి, సత్తుపల్లి నుంచి మానవతారాయ్ వంటి వారిని కొత్తగా తెరపైకి తీసుకువచ్చి వీరిని ఎంకరేజ్? చేస్తున్నట్లు రేవంత్ రెడ్డిపై ఆరోపణలున్నాయి. దీంతో సీనియర్లు కొంత ఆగ్రహానికి గురవుతున్నారు. ఉదాహరణగా జనగామలో మాజీ మంత్రి పొన్నాల, సత్తుపల్లిలో సంభాని చంద్రశేఖర్, నిజామాబాద్‌లో మధుయాష్కీ, కామారెడ్డిలో షబ్బీర్ అలీ, జడ్చర్లలో మల్లు రవి, ఖైరతాబాద్‌లో దాసోజు శ్రవణ్ వంటి నేతలు టీపీసీసీ చీఫ్ వ్యవహారంపై కొంత ఆగ్రహంగా కనిపిస్తున్నారు. ఏండ్ల నుంచి పార్టీ కోసం పని చేసుకుంటూ, కార్యకర్తలను కాపాడుకుంటూ వస్తుంటే.. కొత్తగా తన వర్గాన్ని దింపుతున్నారని మండి పడుతున్నారు. తాజాగా విజయారెడ్డి చేరుతున్న పరిణామాలతో మళ్లీ సీనియర్లలో అగ్గి రాజేసినట్లుగా మారింది.

# దోపిడి వ్యవస్థను ప్రశ్నించేది కమ్యూనిస్టులే

## సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సింగు నరసింహారావు



బోనకల్, జూన్ 20 ప్రజా పాలన ప్రతినిధి: దోపిడిదారులను, దోపిడి వ్యవస్థను ప్రశ్నించేది, పోరాడేది ఒక్క కమ్యూనిస్టులు మాత్రమేనని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సింగు నరసింహారావు అన్నారు. మండలంలోని కలకోట గ్రామ శాఖ సిపిఐ మహాసభ సోమవారం నిర్వహించారు. ముందుగా సిపిఐ జిల్లా సమితి సభ్యులు బెజవాడ రవిబాబు జెండా ఆవిష్కరణ చేశారు. మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన సింగు నరసింహారావు మాట్లాడుతూ ప్రస్తుతం దేశం మొత్తం దోపిదడికి గురవుతుందని, పేదల రక్తమాంసాలు వడ్డీ పన్నుల రూపంలో కట్టిన ప్రజాసొమ్మును కార్పోరేట్ శక్తులకు మోడీ ధారపోస్తున్నారన్నారు. మొన్న జరిగిన అగ్నిపథ్ అలర్లలో చాలా మంది మేధావులు ప్రజాసొమ్మును నష్టపరిచారని కూనీరాగాలు తీస్తున్నారన్నారు. అయినప్పటికీ పెద్దపెద్ద నవరత్న, మహారత్న లాంటి లాభాలు ఉన్న ప్రజా ఆస్తులను మోడీ అత్యంత తక్కువ ధరకు మోడీ విక్రయిస్తున్నప్పుడు మేధావులు ఎక్కడ ఉన్నారని ఆయన ప్రశ్నించారు. విమానశ్రయాలు, నౌకాశ్రయాలు, ఎస్ఐసి, టెలికాం, రైల్వే, రోడ్డు మార్గాలు అంబానీ, ఆదానీలకు అమ్మినప్పుడు ఈ మేధావులు ఎక్కడ దాక్కున్నారో తెలపాలన్నారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వ ఆస్థి అంటూ ఏది ఉండబోదని, అలా జరిగితే నష్టం కేవలం పేదప్రజలకేనన్నారు. రాబోయే రోజుల్లో పేదలు, అట్టడుగు వర్గాలు, మధ్య తరగతి ప్రజలు దోపిడి గురికాకుండా ఉండాలంటే కమ్యూనిస్టులు పక్షాన, ఎర్రజెండాకు అండగా నిలవాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు బెజవాడ రవిబాబు, సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, నాయకులు యంగల ఏలేషు, మాతాంగి శ్రీనివాసరావు ,బలుగూరి అచ్చయ్య, యంగల సుందర్ రావు, యంగల కేలీ, చావా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**శాఖ కార్యదర్శిగా, సహాయ కార్యదర్శులుగా....**

కలకోట శాఖ కార్యదర్శిగా యంగల పెద్దరమేష్, సహాయ కార్యదర్శులుగా తోటపల్లి సుదర్శన్, యంగల వెంకటమ్మలతో మరో 9 మంది కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమ ఎన్నిక పట్ల మండల పార్టీ, జిల్లా పార్టీలకు కృతజ్ఞతలు తెలిపారు. రాగల రోజుల్లో సిపిఐ పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తామని, పార్టీ పిలుపు మేరకు ప్రజా ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషిస్తామన్నారు.

## తెలంగాణ రైతు సంఘం ద్వితీయ మహాసభలను జయప్రదం చేయండి: బాగం నరసింహారావు..



పాలేరు జూన్ 20 ప్రజా పాలన ప్రతినిధి :ఖమ్మం జిల్లా నేలకొండపల్లి నేలకొండపల్లి లోని కర్నాటి క్రిష్ణయ్య భవన్ లో నేలకొండపల్లి మండల తెలంగాణ రైతు సంఘం కార్యవర్గ సమావేశం మచ్చా రఘుపతిరావు అద్యక్షతన జరిగినది. ఈమావేశంలో రైతు సంఘం నేలకొండపల్లి మండల కార్యదర్శి బాగం నరసింహారావు మాట్లాడుతూ జులై 1 న హుజుర్ నగర్ లో జరిగే రైతు సంఘం బహిరంగ సభలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈకార్యక్రమంలో నేలకొండపల్లి మండల సిపిఐ కార్యదర్శి కర్నాటి బానుప్రసాద్, రైతు సంఘం జిల్లా నాయకుడు కనకబండి శీతరాములు, నేలకొండపల్లి మండల రైతు సంఘం నాయకులు చావా గణపతిరావు,మాలోతు అయోధ్య,రాయల మాధవరావు,సిర్రా ప్రసాద్, భూక్యా వెంకటేశ్వరరావు, నేలకొండపల్లి సిపిఐ గ్రామ కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని పథ్ ని వెనక్కి తీసుకోవాలి

**ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి మిట్టపల్లి తిరుపతి**




మంచిర్యాల టౌన్, జూన్ 20, ప్రజాపాలన : అగ్ని పథ్ ని వెనక్కి తీసుకోవాలని ఎస్.ఎఫ్.ఐ జాతీయ కమిటీ పిలుపు మేరకు మంచిర్యాల జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ముందు నిరసన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అగ్నిపథ్ స్కీం కు వ్యతిరేకంగా పోరాటాలు చేస్తున్న ఆలిండియా నాయకత్వాన్ని అరెస్టు చేయడం కేంద్ర ప్రభుత్వం సిగ్గుమాలిన చర్య అని, ఎస్.ఎఫ్.ఐ జాతీయ ప్రధాన కార్యదర్శి మయూఖ్ బిస్వాస్, డి.వై.ఎఫ్ఐ జాతీయ అధ్యక్షుడు ఎ.ఎ రహీమ్, డి వై ఎఫ్ ఐ ప్రధాన కార్యదర్శి హిమగ్నరాజ్ భట్టార్య , డిల్లీ కార్యదర్శి ప్రీతీష్ మీనన్ ,జె.ఎన్.యు అధ్యక్షురాలు ఐషే ఘోష్ లను ఆదివారం ఢిల్లీ పోలీసులు అరెస్టు చేయడాన్ని ఎస్ఎఫ్ఐ తీవ్రంగా ఖండిస్తోందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకుని వచ్చిన అగ్నిపథ్ వెంటనే రద్దు చేయాలని లేని యెడల పలు ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పవన్,బదీర, శ్రీను,వంశీ, రామేష్, రాకేష్, వరుణ్, తేజ్, తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలు చెల్లించాలి

**సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్**




మంచిర్యాల టౌన్, జూన్ 20, ప్రజాపాలన : మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలు వెంటనే చెల్లించాలని తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న భోజన కార్మిక కమిటీ పిలుపు మేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం వంట చేసే కార్మికులకు ఇప్పటికి గత సంవత్సరం నుండి కేవలం ఒక నెల మాత్రమే వేతనాలు ఇచ్చారు, ఏడు నెలలు గడుస్తున్నా ఇప్పటికి ప్రభుత్వం బిల్లులు చెల్లించక పోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం స్పందించి పెండింగ్, పెంచిన వేతనాలు వెంటనే చెల్లించి, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు రాజేశ్వరి, అంజలి, నాగమణి, అనసూర్య మల్లక్క, చిన్నక్క,పోసక్క, పద్మక్క పాల్గొన్నారు.

## తనదైన శైలిలో ఆర్థిక సహాయం అందజేస్తున్న జెడ్ పి టి సి ఉప్పల వెంకటేష్



ఇబ్రహీంపట్నం జూన్ 20 ప్రజాపాలన ప్రతినిధి : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మితమవుతున్న 50 పూర్తి ఇండ్ల నిర్మాణలలో భాగంగా ఈరోజు ఇల్లు లేని నిరుపేద కుటుంబానికి చెందిన అయిల్ పార్వతమ్మ భర్త కీర్తిశేషులు ఆయిల్ పాండయ్య గౌడ్ ఇంటి స్లాబ్ ఈరోజు వేయించడం జరిగింది పూర్తి ఇంటి నిర్మాణంలో భాగంగా తన ట్రస్ట్ ద్వారా స్టీల్ , సిమెంట్, ఇసుక తదితర ఇంటి నిర్మాణ సామాగ్రిని అందజేసిన తలకొండపల్లి %గ్రుజ% ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, శ్రీ ఉప్పల వెంకటేష్ . ఈ సందర్భంగా ఇళ్ళు లేని నిరుపేద కుటుంబానికి చెందిన ఆయిల్ పార్వతమ్మ కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్ అన్న గారికి కృతజ్ఞతలు తెలిపినారు.



ఈ కార్యక్రమంలో గ్రామ ఎంపీటీసీ మల్లె కేడి అంబాజీ గ్రామ ఉప సర్పంచ్ అజీజ్, మాజీ ఉప సర్పంచ్ బోయ నర్సింలు నాయకులు తిరుమణి లచ్చయ్య గౌడ్. లకు మల్ల మల్లేష్ .తదితరులు పాల్గొన్నారు. ఈరోజు రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలంకోరంతకుంట తాండ గ్రామ పంచాయతీకి చెందిన కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ రాత్రి రామావత్ వశ్య మరణించడం జరిగింది. ఈ విషయం స్థానిక నాయకుల తెలుసుకున్న తలకొండపల్లి, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ , ఉప్పల వెంకటేష్ లిమృతుడి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ తన ట్రస్ట్ ద్వారా 3,000/- వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మృతుడి అంత్యక్రియల నిమిత్తం వారి కుటుంబానికి తన అనుచరుల ద్వారా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రవి నాయక్ సక్రు భీమ శ్రీను సర్పంచ్ రాము నాయక్ ఉప సర్పంచ్ రమేష్ నాయక్ మల్లేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఈడి విచారణ పేరు తో బి జె పి అధికార దుర్వినియోగం



మంచిర్యాల టౌన్, జూన్ 20, ప్రజాపాలన : ఈడి విచారణ పేరు తో బి జె పి అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని, కాంగ్రెస్ పార్టీ నాయకురాలు సోనియా, రాహుల్ గాంధీలను వేధించే విధానాలను విడనాడాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది . ఈ మేరకు సోమవారం ఐబీ చౌరస్తాలో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మంచిర్యాల పట్టణ అధ్యక్షుడు తూముల నరేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పూదరి తిరుపతి , మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు పెంట రజిత, మాట్లాడుతూ సోనియా గాంధీ ,రాహుల్ గాంధీలను ఈడి విచారణ పేరుతో వేధించడం శోచనీయమని కాంగ్రెస్ నేతలు అన్నారు . దేశంలో కాంగ్రెస్ పార్టీ వేగంగా విస్తరిస్తుండడంతో ఓర్వలేని బిజెపి ప్రభుత్వం విచారణల పేరుతో వేధింపులకు పాల్పడుతుందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ఈడీ, సిబిఐ లను అడ్డం పెట్టుకుని వేదింపులకు పాల్పడుతోందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో , ఒ బి సి సెల్ జిల్లా చైర్మన్ వడ్డే రాజమౌళి,మహిళ పట్టణ అధ్యక్షురాలు గజ్జెల హేమలత, మహిళ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లవి,మహిళ పట్టణ ఉపాధ్యక్షురాలు శైలజ,ఆది శశి కళ,యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు షేర్ పవన్, పెంట రమేష్, బోల్లం భీమయ్య,దోమల రమేష్, స్వామి,తిరుపతి, తజమ్ముల్, ఖదిర్,మోహన్ రెడ్డి,రఫీ,సత్యం,వేముల రమేష్, ఫర్వేజ్,రాజన్న, రామస్వామి, షకీల్, ప్రకాష్ , లక్ష్మణ్, కుమార్,రాజ్ కుమార్,అజయ్, తదితరులు పాల్గొన్నారు

## భాస్కర్ల వాసు పై పోలీసు బాసు ప్రశంసలు



మంచిర్యాల బ్యూరో, జూన్ 20, ప్రజాపాలన ప్రతినిధి: మంచిర్యాల జిల్లా కేంద్రానికి చెందిన వాసు యాడ్స్ అధినేత భాస్కర్ల వాసు నుడిజిపి మహేందర్ రెడ్డి ప్రశంసించారు. సోమవారం రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో డిజిపి మహేందర్ రెడ్డి ని వాసు యాడ్స్ ఆధినేత బాస్కర్ల వాసు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తను స్వయంగా గీచిన డిజిపి చిత్రపటాన్ని అయనకు బహుకరించారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ చిత్ర కళను భావితరాలకు అందించాలని సూచించారు. మీ జ్ఞాపిక నాకు బాగా నచ్చింది అని ఆయనను ప్రశ్నించారు. చిత్రకారులు తమ కళల ద్వారా సమాజంలో ప్రత్యేక మైన గుర్తింపు పొంది ప్రజల్లో స్థిరాస్తాయిగా నిలిలుస్తారని అన్నారు.

## సికింద్రాబాద్ దాడి ఘటనలో దర్యాప్తు ముమ్మరం

(మొదటి పేజీ తరువాయి)

20 రౌండ్ల కాల్పులు...

మొదట లాఠీచార్జ్ చేశామని.. అయినా ఆందోళనకారులు వినకపోవడం, పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో ఆర్పీఎఫ్ పోలీసులు 20 రౌండ్ల కాల్పులు జరిపారని తెలిపారు. 20 రౌండ్లలో ఒక బుల్లెట్ తగలడంతో రాకేశ్ చనిపోయారన్నారు. మిగిలినవన్నీ గోడలకు, ఇతర ప్రదేశాల్లో పడ్డాయని పేర్కొన్నారు. 12 మందికి గాయాలయ్యాయని వెల్లడించారు. ప్రైవేట్ కోచింగ్ సెంటర్ల ఆధ్వర్యంలోనే ప్లాన్ చేసినట్లు గుర్తించామన్నారు. నిందితుల మొబైల్ డేటా, వాట్సాప్ చాటింగ్స్, సీసీ ఫుటేజీల ఆధారంగా దర్యాప్తు చేస్తున్నామన్నారు.

అభ్యర్థులు కాకుండా మిగతా వాళ్లెవరు?

రాష్ట్రంలో రన్నింగ్, ఫిట్?నెస్ టెస్టుల్లో పాసై ఆర్మీ ఎగ్జామ్ రాసేందుకు ఎదురుచూస్తున్న అభ్యర్థుల సంఖ్య 2,800. ఎట్టి పరిస్థితుల్లోనూ అభ్యర్థులందరూ ఆందోళనలో పాల్గొనే అవకాశం లేదు. దాడిలో 2వేల మంది పాల్గొన్నారని అనుకుంటే, అందులో ఎంతమంది అభ్యర్థులు? మిగతా వాళ్లెవరు? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇందులో బయటి వ్యక్తుల ప్రమేయంపై దృష్టి పెట్టారు. దాడిలో ప్లాట్ ఫామ్ 2 బాగా దెబ్బతింది. ప్లాట్ ఫామ్ 1 వైపు పోలీసులు ఉండడంతో ఆందోళనకారులు అటువైపు వెళ్లలేదు. ఇప్పుడు అక్కడున్న సీసీ కెమెరాలే కీలకంగా మారాయి. దాడికి ప్లాన్ లో 4 వాట్సాప్ గ్రూపులే కీలకంగా మారాయని, వీటి ద్వారానే అందన్నీ కోఆర్డినేట్ చేశారని పోలీసులు గుర్తించారు. ఆ గ్రూపుల అడ్మిన్లు, వాటిల్లోని సభ్యుల వివరాలను సేకరించారు. ఈ వివరాల ద్వారా ఆందోళనలో పాల్గొన్నది ఎవరో తెలుసుకోవచ్చని భావిస్తున్నారు. అసలు అభ్యర్థులను రెచ్చగొట్టింది ఎవరు? అన్న కోణంలోనూ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. కాగా, దాడికి ఐదు రోజుల ముందు నుంచే వాట్సాప్ గ్రూపుల్లో ప్లాన్ జరుగుతుంటే విషయం బయటకు కూడా రాలేదు. దాడి విషయం తెలిసి సైలెంట్?గా ఉన్నోళ్లు కూడా నేరస్తులేనని పోలీసులు అంటున్నారు.

## అమిత్ షాతో ఓబిసి మోర్చా అధ్యక్షుడు లక్ష్మణ్ భేటీ

న్యూఢిల్లీ: కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ని బీజేపి జాతీయ ఓబిసి మోర్చా అధ్యక్షుడు లక్ష్మణ్ సోమవారం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. దాదాపు అరగంట పాటు సాగిన సమావేశం జరిగింది. తనకు ఉత్తరప్రదేశ్ నుంచి రాజ్యసభకు నామినేట్ చేసినందుకు లక్ష్మణ్ ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో బీజేపీ విస్తరణ, దేశవ్యాప్తంగా ఓబీసీ మోర్చా చేపడుతున్న కార్యక్రమాలపై అమిత్ షా తో డాక్టర్ లక్ష్మణ్ చర్చించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో గెలిచి మోడీకి కానుకగా ఇస్తామని అన్నారు. కేంద్ర బిజెపి నాయకత్వం రాష్ట్రం పై ఫోకస్ పెట్టింది. ఇందులో భాగంగానే హైదరాబాద్ లో జాతీయ కార్యవర్గ సమావేశాలు ఏర్పాటు చేసినట్టు అమిత్ షా తెలిపారు. నగరంలో భారీ బహిరంగ సభ ఏర్పాటుకి అధిష్ఠానం ఒప్పుకుందని ఈ సందర్భంగా లక్ష్మణ్ తెలిపారు. రాష్ట్రంలో బీజేపీ లోకి చేరికలు ఆ గాయన్నది అవాస్తవం అన్నారు.

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?
ప్రశ్న మాది - లక్ష మీది

నేటికీ సమాజంలో గౌతమ బుద్ధ , జ్యోతిరావు ఫూలే, డాక్టర్ అంబేడ్కర్, బాబు జగజీవన్ రామ్, బీ పీ మండల్ , షేక్ ఫాతిమా, సురవరం ప్రతాపరెడ్డి , త్రిపురనేని రామస్వామి చౌదరి , రఘుపతి వెంకటరత్నం నాయుడు మొదలగువారు అంటే ఎవరో అని తెలియని వాళ్ళు ఉన్నారు. ఈ మధ్య కాలంలో కొందరు రాజకీయ నాయకులు బహుజన మహనీయుల చిత్రపటాలను చూసి ఎవరు వీళ్ళు అని ప్రశ్నించిన సందర్భాలు నెలకొన్నాయి.

మన బహుజన సామాజిక స్ఫూర్తిదాతల చరిత్ర, ఉద్యమ స్ఫూర్తి మరుగున పడిపోవడంవల్ల భావితరాలకు స్ఫూర్తి మరియు దేశాభివృద్ధిలో పురోగతి ఉండదు. అందువల్ల అన్ని కులాలలోని మహానుభావుల చరిత్రను ప్రపంచానికి తెలియచెప్పాలనే ఉద్దేశంతో ఫూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో మాస్టర్ కీ టీవీ (అంబేడ్కర్ టీవీ) ఛానల్ లో

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?"
ప్రశ్న మాది - లక్ష మీది

అనే ఒక సరికొత్త ప్రోగ్రాం ను ప్రారంభించబోతున్నాం.

ఈ కార్యక్రమానికి నాంది పలుకుతూ స్పాన్సర్ చేసిన వారి వివరములు :

12.పర్లపల్లి చారిటబుల్ ట్రస్ట్ Rs 5000/-
13.ఓగూరి నాగేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్, Rs 5000/-
14.కుసుమ కమల రత్నం మెమోరియల్ ట్రస్ట్ Rs 2000/-
15. రత్నశ్రీ పార్స్ ఏపీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ Rs 2000/-

స్పాన్సర్ చేసిన వారికి ధన్యవాదములు

ఈ ప్రోగ్రాంకు స్పాన్సర్ చేయదలిచిన వారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించగలరు

మా అకౌంట్ వివరాలు :

Cell No. 9154958315

మీరు Sponsorship amount ను Jai B Bhoomi News Channel Limited - A/c. No: 38072051879 , IFSC : SBIN0005893, State Bank of India,Bazarghat Branch,Hyderabad
అకౌంట్ కు పంపించిన కౌంటర్ ఫైల్ తో పాటు మీ వివరాలు పోస్ట్ ద్వారా లేక masterkeytv234@gmail.com ఈ మెయిల్ కు పంపించగలరు.

ప్రజాపాలన

సంపాదకీయం

మంగళవారం 21, జూన్ 2022

# జీవన సంగీతం

ఒకప్పుడు ఏ ఊరికైనా వెళ్తే, ఆ ఊరు దానికదే ముచ్చటగా కనబడేది. ఆ ఇళ్ల నిర్మాణం, వాటి వాకిళ్లు, వాటి ముందరి చెట్లు, అవి పాకలే అయినా సరే భిన్నంగా ఉండేవి. కలిమిలేముల సమస్య కాదిది. ఈ భూప్రపంచంలో ఆ ఊరిని పోలిన ఊరు ఇంకోటి ఉండకపోయేది. అది దానికదే యునీక్, స్పెషల్. ఇప్పుడు ఏ ఊరిని చూసినా అవే సిమెంటు పౌడరు అద్దుకున్న ముఖాల్లా ఉంటాయి. అంతవరకూ పోనీ అనుకుంటే, ఏ ఊరిలోనైనా ఒకే రకం బ్యానర్లు తగులుతాయి. మనం ఇంకో ఊరికి పోయామన్న అనుభూతే దొరకదు. పోనీ మనుషులను అయినా పలకరిద్దామా అంటే, వాళ్లందరూ ఒకే విషయాలు మాట్లాడుతుంటారు. మనం మన ఊరిలో మాట్లాడే విషయాలే ఆ పక్క ఊరిలో కూడా మాట్లాడుతుంటే వినడం ఎంత విసుగు! ఈ 'ఒకే రకం' అనేదే ఇప్పుడు పెద్ద సమస్య. ఏదీ ప్రత్యేకంగా ఉండదు, ఎందులోనూ జీవం తొణికిసలాడదు. నాస్టాల్జియాను కలవరించడంలో అంత దోషమేమీ లేదు. అది మన విలువైన గతం. ప్రపంచంలో ఇలాంటి మనిషి ఒక్కడే ఉన్నాడు అని నమ్మకం కలిగించేట్టుగా ఎవరూ ఉండటం లేదు. అతనూ అదే పాపులర్ సినిమా గురించో, అవే రాజకీయాల గురించో మాట్లాడతాడు. కారణం ఏమంటే, అందరమూ ఒకే రకమైన సమాచారాన్ని డంప్ చేసుకుంటున్నాం. కెరియర్ వరకూ ఏమో గానీ, కరెంట్ ఎఫైర్స్‌లో మాత్రమే జీవితం లేదు. సమాచారం రోజురోజుకూ దొర్లిపోయేది. అందులో జీవిత కాలానికి స్వీకరించగలిగే బరువు ఉండదు. కానీ ప్రపంచమంతా అనుసంధాన మయ్యాక అందరూ చూస్తున్నది ఒకటే, అందరూ చదువుతున్నది ఒకటే. వేరు చూపు లేదు, వేరు ఆలోచన లేదు, వేరుగా దర్శిస్తున్నది లేదు. మొత్తంగా ఒరిజినాలిటీ అనేది లేకుండా పోయింది. అసలు అనుభవాలే భిన్నంగా ఉండకపోయాక ఇంక ఒరిజినాలిటీ ఎక్క%వి% నుంచి వస్తుంది? కానీ ప్రకృతి మనిషినే కాదు, జీవరాశినే అలా పుట్టించలేదు. ప్రతిదీ దానికదే భిన్నమైనది. ఉదాహరణకు కంచర గాడిదల చర్మాలు జాగ్రత్తగా చూడండి. అన్నీ నలుపూ తెలుపూ చారలే. కానీ ఏ ఒక్క చార కూడా ఇంకో చారను పోలివుండదు. ఏ ఒక్కదాన్ని పోలిన చారలు ఇంకోదానికి ఉండవు. వాటిదైన చర్మపుముద్ర అది! ప్రతి చెట్టు, ఆకు, పువ్వు ఏ ఒక్కటీ ఒకే రకంగా ఉండవు. కానీ స్థూలంగా అంతా ఒకటే. ఆ సూక్ష్మమైన తేడానే ఎవరికి వారిని ప్రత్యేకంగా నిలబెడుతుంది. కానీ అదే పోగొట్టుకుంటున్నామా అని అనుమానం. "ప్రతి మనిషికంటూ ఉన్న తనదైన రహస్యం ఏదో మాయమైపోయి, అది కేవలం సమాచారంతో భర్తీ అయిపోయింది. జీవిత రహస్యానికీ, ఈ సమా చారానికీ ఏ సంబంధమూ లేదు. ఈ జీవిత రహస్యం అనేది కొంచెం సంక్లిష్టమైనదీ, సులభంగా అర్థం చేసుకోలేనిదీ. దాని చుట్టూ మనం నర్తించగలం, అబ్బురపడగలం. కానీ అది కిలోబైట్లు, గిగా బైట్ల సమాచారంతో మాత్రం భర్తీ చేసుకోలేనిది" అంటారు స్వెత్లానా అలెక్సీవిచ్. చెర్నోబిల్ దుర్ఘ టన, సోవియట్ పతనం, సోవియట్ అఫ్గానిస్తాన్ యుద్ధం లాంటి బీభత్సాల అనంతరం స్త్రీలు, పురుషులు, పిల్లలు, వృద్ధులు అందరితోనూ స్వెత్లానా మాట్లాడారు. బాధిత జనాల్ని ఇంటర్వ్యూలు చేస్తూ వెలువరించిన మౌఖిక చరిత్రలకుగానూ రష్యన్ భాషలో రాసే ఈ బెలారూస్ పాత్రికేయురాలు నోబెల్ గౌరవం పొందారు. "ప్రపంచంలో ఎటు చూసినా ఈ 'బనాలిటీ' (ఒరిజినాలిటీ లేకుండా పోవడం) నిండిపోయివుంది. వారిదైన సొంత మాట మాట్లాడేస్థాయికి తేవాలంటే మనుషులలోని దీన్ని ఒలిచెయ్యాలి. అప్పుడు మాత్రమే వాళ్లు అంతకు ముందు ఏ మనిషీ చెప్పలేని మాటలు చెబుతారు. మనుషులను ఆ స్థాయికి తీసుకెళ్లడం నాకు ముఖ్యం" అంటారు స్వెత్లానా. అప్పుడు మాత్రమే "నాకు అది తెలుసని నాక్కూడా తెలియదు" అని వాళ్లే ఆశ్చర్యపోతారు. యుద్ధం లేదా అత్యంత విపత్కర పరిస్థితుల్లోనే మనిషి ఉద్వేగమూ, వివేకమూ పైస్థాయికి వెళ్తాయి. విషయం మొత్తాన్నీ చాలా పైచూపుతో చూడగలిగే దృష్టి అలవడుతుంది. ఆ స్థితిలో చేయగలిగే వ్యాఖ్యానం జీవితాన్ని దర్శింపజేస్తుంది. అందుకే ప్రపంచంలో చాలా కళాఖండాలు యుద్ధ ఫలితంగా పుట్టాయి. కానీ గొప్ప కళ సంభవించడం కోసం కల్లోలం జరగకూడదు. కళ కంటే కూడా ఏ కాలంలోనైనా ప్రాణం ముఖ్యం. అందుకే మామూలు జీవితాన్నే మహత్తరంగా మార్చుకో గలగడం తెలియాలి. 'ఒక పువ్వు రంగును చూస్తూ శతాబ్దాలు బతుకుతా'నన్న కవీంద్రులం కావాలి. జీవితంలో నలిగిపోయిన మనిషి మాట్లాడే తీరు వేరుగా ఉంటుంది. కానీ ఆ నలిగిన మనిషి ఎవరు? ఆ ప్రశ్నకు జవాబు: ఎవరు కాదు? ప్రతి ఒక్కరూ జీవితాన్ని గొప్ప దృష్టితో చూడగలగడానికి అర్హులే అయినప్పుడు మరి అందరూ 'ఒకే రకం' అన్న ఫిర్యాదు ఎటుపోయింది? సమాచార బదలాయింపు అనే అర్థంలేని మాటలకే మనం పరిమితమవుతున్నాం కాబట్టి. నిజంగా ఒక లోలోతైన సంభాషణ జరగడానికి అవకాశం ఇస్తున్నామా? మాట్లాడే మనుషులు ఉండటమే కాదు, ఆ మాటలకు అంతేస్థాయిలో ప్రతిస్పందించగలిగేవాళ్లు కూడా ఉన్నప్పుడే గొప్ప సంభాషణలు జరుగుతాయి. సాంకేతికంగా అవి ఎక్కడా రికార్డు కాకపోవచ్చుగాక. కానీ మూకుమ్మడి మానవాళి ఉద్వే గపు సంరంభంలో అజ్ఞాతంగా భాగమవుతాయి. వివేకపు రాశులుగా పోగుపడి మనల్ని వెనకుండి నడుపుతాయి. ఆ జీవన సంగీతం చాలా సున్నితమైనదీ, చెవి నుంచి చెవికి సోకేంత రహస్యమైనదీ, వెన్నెల కింద నానమ్మ పక్కన పడుకుని ఏమీ మాట్లాడకుండానే ఏదో అర్థం చేసుకోవడం లాంటిదీ! ఆ జీవనసంగీతమే ప్రపంచంలో వ్యాపిస్తున్న నిర్హేతుకత, మూర్ఖత్వాలకు జవాబు కాగలదు.

# సంఘీభావమే పరాయీకరణకు మందు



మనిషి క్రమంగా మనిషితనానికి దూరమై మాయమవుతున్నాడు. ఆధునిక పెట్టుబడిదారీ ఉత్పాదక వ్యవస్థలో అతడు ఒక మహాయంత్రంలో చిన్న 'మర' లాంటి పాత్రను పోషిస్తున్నాడు. ఈ క్రమంలో సృజనాత్మకతను కోల్పోయి వస్తూత్పత్తి యంత్రంగా మిగిలిపోతున్నాడు. తాను తయారుచేసే వస్తువు పట్ల సంతృప్తి పొందలేకపోతున్నాడు. ఇలా మొత్తంగా పరాయీకరణకు గురై... మనిషి సొంత గుర్తింపు రద్దు అవుతున్న స్థితిలో, దాన్ని కప్పిపుచ్చుకోవడానికి అవసరం ఉన్నా లేకున్నా... వస్తువులను కొంటూ పోతున్నాడు. ఈ వస్తు వినిమయంలోనే ఆనందాన్ని వెదుక్కొంటున్నాడు. తద్వారా వస్తువులే మానవ సంబంధాలను నిర్ణయించే స్థితి ఏర్పడుతోంది. అందుకే సముదాయాల నడుమ అర్థవంతమైన సంఘీభావాన్ని నిర్మించడమే ఇప్పుడు కావలసింది. పెట్టుబడిదారీ విధానాన్ని సునిశిత విమర్శకు గురి చేసే కార్ల్‌మార్క్స్ నేటికీ తన ప్రాసంగికత కోల్పోలేదు. పెట్టుబడిదారీ విధానంలో తీవ్రమైన ఆర్థిక అసమానతలు పెరిగిపోతాయనీ, అలాగే వేతన శ్రామికుని పరాయీ కరణ జరిగే విధానాన్నీ మార్క్స్ పేర్కొన్నాడు. తన తొలి రచనలలో– మనిషి తన పట్ల, తన చుట్టూ ఉన్న ప్రకృతి పట్ల ఎరుక ఉన్న జీవిగా (స్పీసీస్–బీయింగ్) ఒక రకమైన పరాయీ కరణకు గురవ్వడాన్ని ప్రస్తావించాడు. తరువాతి కాలపు రచనలలో ఆయన ఎక్కువగా ఈ పరాయీకరణకు కారణమైన వ్యవస్థీకృత సాంకేతిక అంశాల మీద చూపు నిలిపాడు. పెట్టుబడిదారీ ఉత్పత్తి పద్ధతిలో శ్రామికులు సాధా రణంగా తాము చేసే వస్తు ఉత్పత్తితో ముడి పడి ఉండే సంతృప్తినీ, ఉత్పత్తి అయిన వస్తువుతో తమకు జోడై ఉండే గుర్తింపునూ ఎట్లా కోల్పోతారో వివరించే యత్నం చేశాడు. శ్రమ విభజన ప్రధానంగా ఉండే పెట్టుబడిదారీ ఉత్పత్తి పద్ధతిలో ఉత్పత్తి సామర్థ్యానికి ఇచ్చే ప్రాధాన్యం వల్ల శ్రామికులు వస్తూత్పత్తిలోని ఏదో ఒక అంశానికే పరిమితమై ఆ పనిని మాత్రమే గానుగెద్దులా చేసే యంత్రంలా మారి పోతారనీ, ఈ క్రమంలో తమ సాధారణ మానవ సున్నితత్వాలనూ, ఉత్పత్తితో ఉండే గుర్తింపునూ కోల్పోతారనీ మార్క్స్ వివరిస్తాడు. ఈ రకమైన పరాయీకరణ వలన శ్రామికులకు తాముచేస్తున్న పనులతో మమేకత్వం ఉండదు. ఈ అంశాన్నే సమకాలిక మానవ శాస్త్రవేత్త డేవిడ్ గ్రాబార్, పెట్టుబడిదారీ యుగంలో 'పనికిమాలిన ఉద్యోగాలు' (బుల్‌షిట్ జాబ్స్) ఉన్నాయని ప్రతిపాదించాడు. పనికి మాలిన నౌకరీ అంటే ఏమిటో వివరిస్తూ గ్రాబర్ అవి వేతన శ్రామి కులకు ఏమాత్రం తృప్తిని ఇవ్వనివీ, అర్థరహితమైనవీ అంటాడు. ఇంకా చెప్పాలంటే శ్రామికులు చేస్తున్న పనులు వారి సొంత విలువను ఏ తీరులోనూ పెంచేవి కావనీ అంటాడు. అర్థరహితం, విలువలేని పనులు రాను రానూ అనేక రంగాలలోకి విస్తరిస్తున్నాయనిపిస్తుంది. పెచ్చుపెరిగిపోతున్న ఆటోమేషన్, కృత్రిమ మేధకు లభిస్తున్న ప్రాధాన్యం చూస్తే రాబోయే కాలంలో ఈ పరిస్థితి తీవ్రం అయ్యేటట్టు కనిపిస్తోంది. ఈ స్థితి తీవ్ర మానవ అసంతృప్తికి కారణం అవుతోంది. చేసిన పని నుండి మనం పొందే తృప్తి ఎందుకు మనకు అందకుండా పోతుంది? మనం ఒక మహా ప్రక్రియ (యంత్రం)లో ప్రాధా న్యంలేని చిన్న పని చేసే 'మర' స్థాయికి కుదించబడటమే దీనికి కారణం అని చెప్పుకోవచ్చు. ఉత్పత్తి ప్రక్రియలో ఒక సహజమైన ఉత్సాహ శక్తి ఉబికి రావడం మరుగున పడిపోయి... వాటి స్థానంలో ఆర్థిక, గణిత, అల్గారిథమ్స్‌లకు ప్రాధాన్యం వచ్చింది. చరిత్రకారుడు యువల్ నోవా హారారీ ఇరవై ఒకటవ శతాబ్దిలో అత్యంత ప్రధానమైన పదం కంప్యూటర్ ఆధార గణన లేక 'అల్గారిథమ్స్' అంటాడు. ఈ మారిన పని పరిస్థితులను జాగ్రత్తగా గమనించిన అభివృద్ధి అర్థ శాస్త్రవేత్త గై స్టాండింగ్... 'ప్రికారియట్'(అసురక్షిత లేక అస్థిర కార్మి కులు) తప్పని పరిస్థితులు అన్న భావన తీసుకువచ్చారు. ఈ భావన ప్రకారం పర్మనెంటు నౌకరీలు తగ్గిపోతూ... కాసింత ఉద్యోగ భద్రత, పెన్షన్ సౌకర్యం, ఆరోగ్య రక్షణ వంటివి పూర్తిగా కనుమరుగైపోయి స్వల్పకాల కాంట్రాక్టులు, తాత్కాలిక ఉద్యోగాలు పెరుగుతున్నాయి. ఈ రకమైన నూతన శ్రామికులను 'ప్రికారియట్' అంటున్నాడాయన. సమకాలిక పెట్టుబడిదారీ ఉత్పత్తి వ్యవస్థలో కొత్త పని ప్రపంచాలు వీరితో నిండిపోతున్నాయని అంటున్నాడు. మన కాలంలో పని... అర్థరాహిత్యానికీ, అభద్రతకూ ఏకకాలంలో దారితీస్తోంది. గై స్టాండింగ్, మార్టిన్ గ్రాబర్ వంటి సామాజిక పరిశీలకులు ఈ రకమైన పనికిమాలిన పనులకు, దారుణమైన అభద్రత గల పని పరిస్థితులకు సార్వత్రిక కనీస ఆదాయం (యూనివర్సల్ బేసిక్ ఇన్‌కమ్) ఒక పరిష్కారంగా చూస్తున్నారు. అయితే పని లేదా శ్రమ లక్ష్యం కేవలం ఆదాయ సంపాదన మాత్రమే కాదు. అది పని చేస్తున్న వారికి ఆత్మతృప్తినీ, పరిపూర్తి అనుభూతినీ ఇవ్వడం కూడా ప్రధానం అన్న అమర్త్య సేన్ చెప్పిన ఒక విషయాన్ని కూడా ఇక్కడ మనం గుర్తు పెట్టుకోవాలి. ఆధునిక పెట్టుబడిదారీ వ్యవస్థలో ఇట్లా మనిషి సొంత గుర్తింపు రద్దు అవుతున్న స్థితిలో, మనిషి కొనుగోలుదారుగా మారి... కోల్పోయిన వ్యక్తిత్వాన్ని తన కప్పిపుచ్చుకునే కొనుగోలుదారీతనంతో భర్తీ చేసుకునే కంపెన్సేటరీ కన్స్యూమరిజమ్‌లోకి మారిపోతున్నాడు. అలా మారి 'తాము బాగున్నాం' అనేదానికి గుర్తుగా వస్తువులు కొను క్కోవాలి అనే 'కొనుగోలుదారీ' అవస్థలోకి జారుకుంటున్నాడని ప్రముఖ మార్క్సిస్ట్ భూగోళ విజ్ఞాని డేవిడ్ హార్వే విశ్లేషిస్తున్నారు. ఇటువంటి కొనుగోలు దారీతనానికి నెట్‌ఫ్లిక్స్‌ను ఉదాహరణగా చూపుతున్నాడు. ఈ రకమైన వస్తువులు మీటనొక్కడం ద్వారా అనేక మంది ఒకేసారి వాడుకునే లక్షణం కలిగి ఉన్నవి. కళ్ళు జిగేల్మనే మాల్స్‌లో షాపింగ్ అనుభూతి ఒక కొత్త లోకంలోకి పోయిన అనుభూతిని ఇస్తుంది. ఆ విధంగా మానవ జీవితాలను వస్తువులు ఆక్రమించేస్తున్నాయి. మనుషులు తమ ఇంగితాల మీద, సున్నితత్వాల మీద నియంత్రణ కోల్పోతారని మార్క్స్ చాలాకాలం కిందనే ఊహించాడు. దాన్ని మనం ఇప్పుడు చూస్తూ ఉన్నాం. వస్తువులే మానవ సంబంధాలను నిర్ణయించే స్థితి ఏర్పడుతుంది. వస్తువులకు ఉండే మారకపు విలువనే వస్తువు ఉపయోగ విలువను నిర్ణయిస్తుంది. ఈ స్థితినే ఆయన 'వస్తు వ్యామోహ సంస్కృతి' అన్నాడు. ఈ పరిస్థితే దుస్సహమైన పని పరిస్థితులను, పనికిమాలిన ఉద్యోగాలను పుట్టించి మనుషులలో తీవ్రమైన పరాయీకరణకు దారితీస్తుందనీ అన్నాడు. ఆ మాటలు ఇప్పుడు నిజమవుతున్నాయి. ఈ ఆధునిక పరాయీకరణ పరిస్థితులు కేవలం ఆర్థిక రంగానికి అంటే మార్కెట్‌కు మాత్రమే పరిమితమై ఉండవు. అవి సామాజిక, వ్యక్తిగత, రాజకీయ జీవితాలలోకి కూడా వ్యాపిస్తాయి. రాజ్య యంత్రమూ, దానికున్న సార్వభౌమాధికారమూ అది నియంత్రించే ప్రాంతం మీదా, ప్రజల మీదా ఉండే అధికారం సందర్భంలోనూ ఈ పరాయీకరణ ప్రభావం కనిపిస్తుంది. ప్రజల నుండి పాలన పరాయీకరణకు గురి కావడం ఒక కీలక అంశం. పాలనాధికారం విపరీతంగా కేంద్రీకరించబడటం, పాలకులు తాము చాలా ప్రత్యేకం అనుకోవడం, సామాన్య ప్రజలను దూరం పెట్టడం ఈ పరాయీకరణ రూపాలే. 'అరబ్ స్ప్రింగ్' పోరాటాలూ, 'ఆక్యుపై వాల్‌స్ట్రీట్' పోరాటాలూ... వరాయీకరించబడిన సమూహాలు, జాతి రాజకీయ జీవనంతో తిరిగి పెనవేసుకోవడానికి పడుతున్న ఆరాటానికి చిహ్నాలు! పాలనా యంత్రాంగం, ప్రతినిధులు... ప్రజారాశుల నుండి పూర్తిగా వేరుపడటం అనే పరాయీకరణ ప్రాతినిధ్య సంక్షోభానికి (క్రైసిస్ ఆఫ్ రిప్రెజెంటేషన్) దారి తీస్తున్నది. ప్రతినిధులను ప్రజలు నమ్మని స్థితి ఇది. ఒక రకంగా పైన పేర్కొన్న పోరాటాలు ఈ అవినీతికర స్థితికి వ్యతిరేకంగా ప్రజలు ప్రదర్శించే ఆగ్రహ వ్యక్తీకరణగా అర్థం చేసుకోవచ్చు. ఇలాంటి వాతావరణంలో పరాయీకరణ వల్ల ప్రేరేపితం అయిన నిస్సార కొనుగోలుదారీతనానికీ, ప్రాతినిధ్య సంక్షోభం వల్ల పుట్టు కొస్తున్న, పరిమిత దృష్టి కలిగిన తమ వాటాకు మాత్రమే ప్రాధాన్య మిచ్చే ఉనికి రాజకీయ వాదులకూ మధ్య ఉన్న సంబంధాన్ని అర్థం చేసుకోవలసి ఉంది. తమ పరిధిని తీవ్రంగా పరిమితంగా ఉంచుకునే ఉనికి రాజకీయాలకూ, నిస్సార కొనుగోలుదారీ తత్వానికీ కారణం... మనిషి తన నుండీ, సముదాయం నుండీ పరాయీకరించబడటమే. ఈ స్థితిలో ఊహాశక్తితో అనేక (పీడిత) సముదాయాల నడుమ నాణ్యమైన, అర్థవంతమైన సంఘీభావాన్ని నిర్మించే వైపు చేసే గట్టి ప్రయత్నాలు మాత్రమే... పెట్టుబడిదారీ వ్యవస్థ మీద పోరును పదు నెక్కించి, ప్రజాస్వామ్యాన్ని కాపాడగలవు.

# పిల్లలు చెప్పిన పేరెంట్స్ కథ

తమ తల్లిదండ్రుల పెళ్లిళ్ల గురించి రాసిన ఇద్దరు రచయితల గురించి మాత్రమే నాకు ఇటీవలి వరకూ తెలుసు. ఒకరు నిగెల్ నికల్సన్. ఈయన రాసిన 'పోర్‌ట్రెయిట్ ఆఫ్ ఎ మ్యారేజ్' పుస్తకం తన తండ్రి, రచయిత అయిన వీటా శాక్ విల్లే–వెస్ట్, హెరాల్డ్ నికల్సన్ మధ్య అస్థిరమైన, విశిష్టమైన సంబంధం గురించి చెబుతుంది. మరొకటి జరీర్ మసానీ రాసిన 'అండ్ ఆల్ ఈజ్ సెడ్: మెమోయిర్ ఆఫ్ ఎ హోమ్ డివైడెడ్' అనే పుస్తకం. శత్రుత్వం, పిచ్చితనం, అవిశ్వాసం వంటి కారణాల వల్ల మినూ మసానీ తన భార్య శకుంతల నుంచి విడిపోయిన ఉదంతాన్ని ఇది తెలుపుతుంది. ఆ రోజుల్లో ఆమె ఇందిరా గాంధీ కాంగ్రెస్ (ఐ)లో చేరాలని భావించారు. కాగా మినూ మసానీ లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా ఉండేవారు. వీరి ఉదంతం అప్పట్లో చాలా ఆసక్తి గొలిపింది. నేను ఇప్పుడే మూడో పుస్తకం కూడా చదివాను. దానిపేరు 'సుమిత్ర అండ్ ఎనీస్ టేల్స్: అండ్ రెసిపీస్ ఫ్రమ్ ఎ కిచిడీ ఫ్యామిలీ'. ఇది సీమా చిస్తీ తల్లిదండ్రులు, అసాధారణమైందే అయినప్పటికీ వారి ప్రగాఢమైన ప్రేమ వివాహం గురించిన కథ. ఇది చాలా కొత్తగా, వైవిధ్యపూరితంగా ఉంది. నేను సీమా చిస్తీ వల్లే ఈ మూడో పుస్తకం చదివాను. ఆమె అప్పుడే కాలేజీ విద్య పూర్తి చేసి తన తొలి ఉద్యోగాన్ని నాతోనే ప్రారంభించింది. అందుకు ఈ పుస్తకం నా టేబుల్ వద్దకు వచ్చేసరికి దాన్ని తీసుకోకుండా ఉండలేకపోయాను. సుమిత్ర, ఎనీస్ వివాహం అసాధారణమైందని చెప్పాలి. ఆమె కన్నడిగ, హిందూ వ్యక్తి. అతడు ఉత్తరప్రదేశ్‌లోని దేవిరయా నుంచి వచ్చాడు. ముస్లిం. ఆమె అతడికంటే ఏడేళ్లు పెద్దది. ఇరు కుటుంబాల్లో ఎవరికీ చెప్పకుండానే పెళ్లాడారు. అదృష్టవశాత్తూ తర్వాత వారిని రెండు కుటుం బాలు సాదరంగా ఆహ్వానించాయనుకోండి! తమ కథను చెప్పడంలో, సీమ ఒక మార్మిక శైలిని స్వీకరించింది. కొన్నిసార్లు తన తల్లితండ్రులను మా అమ్మ అనీ, మా నాన్న అనీ రాసిందామె. కానీ చాలాసార్లు మాత్రం వారిని సుమిత్ర, ఎనీస్ అంటూ థర్డ్ పర్సన్ సింగ్యులర్ (ప్రథమ పురుష)లో రాసింది. నిజాయితీగా చెప్పాలంటే, ఇలాంటి హైబ్రిడ్ శైలిని మొదటిసారి చూశాను. ఇది చాలా ప్రభావశీలంగా ఉంది. న్యూఢిల్లీలోని కన్నాట్‌ప్లేస్‌లో మెయిన్ స్ట్రీమ్ పత్రికా కార్యాలయం బేస్‌మెంట్‌లో సుమిత్ర, ఎనీస్ కలిశారు. దట్ ఓల్డ్ స్టేపుల్, ద హౌస్‌హోల్డర్, దిస్, ఇన్ 1964 వంటి సినిమాలు చూస్తూ వారి మధ్య ప్రేమ వికసించిందని సీమ రాసింది. మరింత ఎక్కువగా తన గురించి తెలుసు కోవడానికి ఆమె ఎన్నటికీ విముఖత చూపదని ఎనీస్‌కి అది సంకేతంలా కనిపించిది. కేవలం స్నేహితులుగా మాత్రమే తాము ఉండాల్సిన అవసరం లేదని ఆ సంకేతం ఎనీస్‌కి సూచించింది. ఇది కాల పరీక్షకు నిలిచిన సందర్భం. అది ఫలించింది కూడా! తన తల్లితండ్రుల నేపథ్యం, జీవితం, వారి ప్రేమ గాథ గురించి సీమ చెబుతున్నప్పుడు అన్నీ వివరించి చెప్పలేని నిరాకరణ కనిపించింది. అలాంటి పరిస్థితి మీలో మరింత ఆకాంక్షను రేపుతుంది. సుమిత్ర, ఎనీస్ ఇద్దరూ ఎగువ తరగతి వారే. అత్యంత వేడిగా ఉంటూ మిత్రపూరితంగా లేని నగరంలో తమకంటూ ఒక గూడుకోసం, కనీస వనరుల కోసం ప్రయత్నిస్తూ తొలి తరం వలసవచ్చినవారి గురించిన కథ వీరిది. జీవించడానికి 1960లలో ఒక నివాసం కోసం వెతకటం అనేది ఇప్పుడు కులాంతర, మతాంతర వివాహాలు చేసుకున్న దంపతులు ఎదుర్కొంటున్న సమస్యలాగే ఉంటుంది. ఒక సందర్భంలో లీజుపై సంతకం పెట్టిన తర్వాత ఎనీస్ అంటే అనీష్ (హిందువు) కాదని ఇంటి యజమానురాలికి అర్థమైపోయి ఆ లీజును వెనక్కు తీసుకుంది. పెళ్లయిన సంవత్సరానికి సీమ పుట్టింది. తన పేరును అలా పెట్టడం తనకు గమ్మత్తుగా ఉండిందని సీమ ఒప్పు కుంది. ఎనీస్ తల్లి నీలిరంగు ఉత్తరంలో బోలెడన్ని సూచనలు రాసి పంపింది. సుమిత్ర ఆ సూచనలను పాటిం చింది. తన భర్త ఇంటిపేరు పెట్టుకోవడానికి ఆమె స్వచ్ఛందంగా సిద్ధపడిపోయింది. నిఖా పట్ల సంతృప్తి చెందింది. కానీ ఆమె కూతురు విషయానికి వచ్చేసరికి సీమ అనే పేరు పెట్టడంలో కాస్త సందిగ్ధత ఏర్పడింది. సీమ అనే పేరు హిందూ, ముస్లిం రెండు మతాల పేరును స్ఫురించడంతో సరిగ్గా సరిపోయింది. అయితే తన పేరు గురించి సీమ పెద్దగా పట్టించు కోలేదు కానీ, సుమిత్ర–ఎనీస్ కథలో పేర్లకు ఎంతో ప్రాధాన్యం ఉంది. ఈ రెండు పేర్లకూ ఒకే అర్థం ఉంది. ఎనీస్ అంటే అరబిక్‌లో మంచి మిత్రులు అని అర్థం. సుమిత్ర అనే సంస్కృత పదానికీ అదే అర్థముంది. ఈ ఇద్దరికీ సంబంధించిన ఉమ్మడి లక్షణాల్లో పేర్లు కూడా కలిసిపోయాయి. ఈ పుస్తకంలో సగంపైగా తల్లి తన కుమార్తెకు ఎంపిక చేసే వంటకాల గురించే ఉంటుంది. అయితే ఆ కుమార్తెకు వాటిని చేసేంత సమయం ఉండదు. పైగా వాటిని ఆమె ఒప్పుకోదు. అవి సబ్‌టైటిల్‌ని మాత్రమే వివరిస్తాయి. కానీ అవి దేన్నో సూచిస్తాయి. ఆమె తల్లిదండ్రుల వివాహం ఇరుమతాల సంగమం, కలిపిన కిచిడీ లాంటిది. దీనికి మించి మెరుగ్గా నేను ఈ పుస్తకం గురించి వర్ణించలేను. తొలి నామవాచకం ఇరువురూ ఒక చెంతకు వచ్చి, ఒకే అస్తిత్వంగా మారిపోవడాన్ని సూచిస్తుంది. ఇక రెండోది ఒక కొత్త ఆనందకరమైన దాన్ని రూపొందించేందుకు వివిధ భాగాలను తెలివిగా, ఉద్దేశపూర్వకంగా కలపడాన్ని సూచిస్తుంది. మినూ, శకుంతల దంపతుల లాగా సుమిత్ర, ఎనీస్ పోరాడారా లేక వీటా, హెరాల్డ్ లాగా విభిన్న మార్గాలను అనుసరించారా అనేది నాకు తెలీదు. సీమ కథ అంతవరకూ తీసుకుపోలేదు. కానీ అది మంచిదే. తల్లితండ్రుల అసమ్మ తిని పిల్లలు ఏ మేరకు వెల్లడించవచ్చు అనే అంశంలో ఒక పరిమితి ఉంటుంది. సామరస్యపూర్వకమైన స్నేహం ఆహ్లాదకరమైన పఠనానికి తావిస్తుంది కదా!

## సబితా కామెంట్స్ పై స్టూడెంట్స్ ఫైర్

హైదరాబాద్, జూన్ 20, :చదువుకునే పిల్లలకు కావలసినవి సమకూర్చనపుడు ప్రభుత్వాలెందుకు? ఇప్పుడు అంతటా వినపడుతోన్న ప్రశ్న ఇదే. బాసర ట్రిపుల్ఐటిలో అనేక సమస్యల పరిష్కారం గురించి విద్యార్థులు అనేక రోజులుగా గోడు పెడుతున్నారు. వైస్ ఛాన్సలర్ లేకపోవడం, లైబ్రరీలో పుస్తకాలు లేకపోవడం .. ఇలా అనేకం. వాటికి తెలంగాణ ప్రభుత్వం వెంటనే స్పందించి వారికి కావలసినవి సమకూర్చడంలో విఫలమయింది. తెలంగాణాలో విద్యార్థిలోకం కూడా పూనుకుంటేనే రాష్ట్రం ఏర్పడిందన్నది టిఆర్ ఎస్ ప్రభుత్వం ఎప్పుడో మర్చిపోయింది. కాకున్నా, విద్యర్థులు కాకమ్మ కోరికలేమీ కోరడం లేదు. మౌలిక సదుపాయాల గురించి తలెత్తిన సమస్యలు పరిష్కరించమనే గోడు పెడుతున్నారు. వాటని అవేమీ పెద్ద అంశాలు కానట్టు, అసలు వారి గోలను పెద్దగా పట్టించుకోన వసరం లేనట్టు ప్రభుత్వం వ్యవహరిస్తోంది. అందుకే తీవ్రస్థాయిలో విద్యార్థులు మండి పడి భారీ నినాదాలతో ముఖ్యమంత్రికి, విద్యా శాఖ మంత్రికి బాసర ట్రిపుల్ ఐటిలో పరిస్థితులు బాగా తెలిసేలా బాగా వినిపించేలా ఉద్యమి స్తున్నారు. కానీ విద్యామంత్రి సబితా ఇంద్రారెడ్డిగారికి వారి పరిస్థితులు, సమస్యలు చాలా చిన్నవిగా కనపడటమే విడ్డూరం.ముఖ్యమంత్రితో సంప్రదించి వెంటనే వారి సమస్యలు పరిష్కరించాల్సిందిబోయి అవి చిన్న సమస్యలే, వాటి గురించి ఆందోళనకు దిగడం మంచిది కాదు, ప్రభుత్వం ప్రతిష్టకు భంగం కలిగేలా చేయరాదని మంత్రిగారు ఒక లేఖలో విద్యార్థులను కోరడంలో అర్ధ మేమిటో మంత్రి గారే సెలవియ్యాలి. అంతే కాకుండా బాసర ట్రిపుల్ఐటీ అన్న విషయమే విద్యామంత్రి సబిత గారికి తెలియదు. అందుకే కాబోలు బాసర ఐఐటి అని ప్రస్తావించారు. బాసరలో వున్నది ఐఐటి కాదు ట్రిబుల్ ఐటి! ఈ విషయాన్ని కూడా విస్మరించారు. మొన్నటివరకూ ఎంతో ప్రతిష్టాత్మకమయినది,ప్రభుత్వానికి రాష్ట్రానికి ఎంతో పేరు తెస్తున్న సంస్థ అంటూ పొగిడినవారే విద్యా ర్థుల మౌలిక వస తుల గురించి పట్టించుకొనకుండా కేవలం రాజకీయ ప్రసంగాలతో మభ్యపెట్టే ప్రయత్నాలు చేయడంలో అర్థమే మిటని విద్యార్థి లోకం ప్రశ్నిస్తోంది. ఐఐఐటికి శాశ్వత వైస్ ఛాన్సలర్‌ను నియమించడానికి మీనమేషాలు లెక్కించడాన్ని రాజకీయ దురుద్దేశం గానే తీసుకోవాలా? ఎందుకు ఇంత నిర్లక్ష్యమని అడుగుతున్నారు. తల్లిలా తాను చెబుతున్న మాటలు విద్యా ర్థులు చెవికెక్కిం చుకోని ఉద్యమించడం ఆపేయాలని అడుగుతున్న మంత్రి మరి ఇన్ని రోజులు తన బిడ్డలవంటి విద్యార్థుల గోడు వినడానికి సమయం ఇవ్వకపోవడమేమిటి? విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకున్న ప్రభుత్వాలు కలకాలం నిలవవు అన్నది చరిత్ర చెబుతున్న సత్యం. ఇప్పటికైనా తెలంగాణా ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి కూడా ఈ విషయంలో మంచి నిర్ణయం తీసుకుంటారనే ఆశిద్దాం.

## ఆపరేషన్ ఆకర్ష్ కు టీ కాంగ్రెస్ తెర

హైదరాబాద్, జూన్ 20, :ఆపరేషన్ ఆకర్ష్ కు టీపీసీసీ చీఫ్ రేవంత్ తెర తీసారు. అధికార టీఆర్ఎస్ లో అసంతృప్తులను గుర్తించి తమ వైపు తిప్పుకొనే కార్యాచరణ ప్రారంభించారు. అందులో భాగంగా..టీఆర్ఎస్ లో కార్పోరేటర్ గా ఉన్న పీజేఆర్ కుమార్తె విజయారెడ్డి ని కాంగ్రెస్ లోకి ఆహ్వానించారు. టీపీసీసీ చీఫ్ రేవంత్ తో విజయా రెడ్డి భేటీ అయ్యారు. తాను పార్టీ వీడుతున్నట్లు స్పష్టం చేసారు. గ్రేటర్ ఎన్నికల వేళ విజయా రెడ్డి డిప్యూటీ మేయర్ పదవి ఆశించారు. కానీ, దక్కలేదు. ఆ ఎన్నిక సమయంలోనే ఎన్నికల హాల్ నుంచి విజయా రెడ్డి సడన్ గా వెళ్లిపోయారు. ఖైరతాబాద్ నియోజకవర్గ పరిధిలో పీజేఆర్ వారసులుగా తనకు ప్రాధాన్యత దక్కాలని విజయా రెడ్డి కోరుకున్నారు. అయితే, అక్కడ ఎమ్మెల్యేగా దానం నాగేందర్ ఉన్నారు. అదే సమయంలో తనకు పార్టీలో తగిన గుర్తింపు లేదనే అసంతృప్తితో విజయా రెడ్డి ఉన్నారు. గతంలోనూ పలు సార్లు విజయా రెడ్డి తనలోని అసంతృప్తిని బయట పెట్టారు. విజయా రెడ్డి పార్టీ వీడుతున్నారనే సమాచారంతో టీఆర్ఎస్ కు చెందిన నేతలు ఇప్పటికే చర్చలు చేసారు. వారితో తాను టీఆర్ఎస్ తోనే ఉంటానని చెప్పుకొచ్చారు. కానీ, ఇప్పుడు రేవంత్ తో సమావేశమైన తరువాత ఈ నెల 23న కాంగ్రెస్ లో చేరనున్నట్లు విజయా రెడ్డి ప్రకటించారు. కొత్త నియోజకవర్గం నుంచి రేవంత్ పోటీ – సీనియర్లు సైతం : సునీల్ కనుగోలు కొత్త లెక్కలు తన తండ్రి రాజకీయాలను కొనసాగిస్తానని వెల్లడించారు. దీంతో..టీఆర్ఎస్ కార్పోరేటర్ పదవికి రాజీనామా చేయాల్సి ఉంది. పీజేఆర్ తనయుడు విష్ణు రాజకీయంగా పూర్తిగా దూరంగా ఉంటున్నారు. గతంలో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా కాంగ్రెస్ నుంచి గెలిచిన విష్ణు.. ఇప్పుడు రాజకీయంగా క్రియాశీలకంగా లేరు. ఇప్పుడు విజయారెడ్డి తాను కాంగ్రెస్ లోకి వెళ్లాలని నిర్ణయించటంతో..వచ్చే ఎన్నికల్లో అసెంబ్లీ టిక్కెట్ పైన ఆ పార్టీ నుంచి హామీ దిక్కినట్లుగా ప్రచారం సాగుతోంది. ఈ నెల 23న కాంగ్రెస్ లో చేరిన తరువాత తాను టీఆర్ఎస్ ఎందుకు వీడిందీ విజయా రెడ్డి వివరించే అవకాశం కనిపిస్తోంది.

## అధికార పార్టీలో ఆధిపత్య పోరు

కరీంనగర్, జూన్ 20,:పూర్వపు మహబూబ్‌నగర్ జిల్లా రాజకీయాలపై టీఆర్ఎస్ పార్టీ సీరియస్ ఫోకస్ పెట్టింది. ముఖ్యంగా నేతల మధ్య ఉన్న ఆధిపత్య పోరు పార్టీకి ఇబ్బందికరంగా మారింది. దీంతో స్వయంగా మంత్రి కేటీఆర్ రంగంలోకి దిగి, పరిస్థితిని చక్కదిద్దే ప్రయత్నం చేస్తున్నారు.కొల్లాపూర్ ఎమ్మెల్యే హర్ష వర్ధన్ రెడ్డి తనపై ఆరోపణలు చేస్తున్న నేపథ్యంలో మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు ఓపెన్ ప్రెస్ మీట్‌కు సిద్ధం అయ్యారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే హర్ష వర్ధన్‌కు ఓపెన్ ఛాలెంజ్ విసిరారు. తనపై ఎలాంటి ఆరోపణలు, ప్రశ్నలు ఉన్నా ఈ నెల 26న కొల్లాపూర్ సెంటర్‌లో తేల్చు?కుందామంటూ జూపల్లి సవాల్ విసిరారు. ఓపెన్ ప్రెస్ మీట్ కోసం తానే స్వయంగా పోలీసుల అనుమతి తీసుకుంటానని ఆయన అన్నారు. దీంతో ప్రస్తుతం ఉమ్మడి పాలమూరు జిల్లా రాజకీయాలు రసవత్తరంగా మారాయి. జిల్లాలో వర్గపోరుకు చెక్ పెట్టేందుకు, స్వయంగా కేటీఆర్ ఎంట్రీ ఇవ్వడంతో ఇవి మరింత హీటెక్కాయిజ పూర్వపు మహబూబ్‌నగర్ జిల్లా రాజకీయాలపై టీఆర్ఎస్ పార్టీ సీరియస్ ఫోకస్ పెట్టింది. ముఖ్యంగా నేతల మధ్య ఉన్న ఆధిపత్య పోరు పార్టీకి ఇబ్బందికరంగా మారింది. దీంతో స్వయంగా మంత్రి కేటీఆర్ రంగంలోకి దిగి, పరిస్థితిని చక్కదిద్దే ప్రయత్నం చేస్తున్నారు. కొల్హాపూర్ గులాబీ గూటిలో ఎమ్మెల్యే హర్షవర్ధన్ రెడ్డి, మాజీమంత్రి జూపల్లి కృష్ణారావు మధ్య ఆధిపత్య పోరు తారాస్థాయికి చేరుకుంది. గత ఎన్నికల్లో టీఆర్ఎస్ అభ్యర్థిగా జూపల్లి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. కాంగ్రెస్ నుంచి గెలుపొందిన బీరం హర్షవర్ధన్ రెడ్డి కాంగ్రెస్‌ను వీడి, కార్ ఎక్కడంతో కొల్హాపూర్ టీఆర్ఎస్‌లో అగ్గి రాజుకుంది. తాజా, మాజీ నేతల మధ్య ఒక్కటంటే ఒక్క విషయంలో కూడా ఐక్యత కుదరడం లేదు.

# దక్షిణాది రాష్ట్రాల పార్లమెంటు స్థానాలకు ఎసరు!

గంపెడు పిల్లల్ని కని సుఖ సంతోషాలతో జీవించండి అనే పాత కాలం రోజులు పోయాయి. ఒకరిద్దరు పిల్లలతో ఆనందంగా జీవించండి, ఆర్థిక ఇబ్బందులకు దూరంగా ఉండండి అంటూ పెద్దలు తమ పిల్లల్ని దీవించే కాలం వచ్చేసింది. అలాగే యువతలో కూడా కుటుంబ భవిష్యత్, ఆర్థిక పురోగతి వంటి విషయాలలో స్పష్టతతో ముందుకు అడుగు వేస్తున్నారు. ఈ కారణంగా దేశంలో జనాభా పెరుగుదల నియంత్రణలోకి వచ్చింది. అయితే ఇది ఉత్తరాదితో పోలిస్తే.. దక్షిణాదిలోనే ఒకింత ఎక్కువగా ఉంది. ఇక దేశంలో ఉత్తరాది ఆధిపత్యం అధికం, దక్షిణాది పట్ల చిన్న చూపు అన్న భావన దక్షిణాది వారిలో చాలా కాలం నుంచీ ఉంది. జాతీయ భాష అంటూ హిందీని నెత్తిన రుద్దుతున్నారనీ, హిందీ రాని వారిని అంటే ముఖ్యంగా దక్షిణాది వారిని దేశంలో రెండో తరగతి పౌరులుగా చూస్తున్నారని దక్షిణాది వారు ఆవేదన వ్యక్తం చేస్తున్న పరిస్థితి మొదటి నుంచీ ఉంది. జనాభా నియంత్రణ దేశ ప్రగతిని అత్యంత కీలకమంటూ గతంలో కేంద్రం విస్తృతంగా ప్రచారం చేసింది. కుటుంబ నియంత్రణను విజయ వంతంగా అమలు చేసిన రాష్ట్రాలకు ప్రోత్సాహకాలు కూడా ప్రకటించింది.దక్షిణాది రాష్ట్రాలలోనే కుటుంబ నియంత్రణ ప్రచారానికి ఉత్తరాదితో పోలిస్తే ఎక్కువ స్పందన కనిపించింది. అదే ఇప్పుడు దక్షిణాది రాష్ట్రాలకు జాతీయ రాజకీయాలలో ప్రాతినిధ్యం తగ్గిపోయే ముప్పును తెచ్చింది. షెడ్యూల్ ప్రకారం 2026లో నియోజకవర్గాల పునర్విభజన అంటూ జరిగితే లోక్ సభలో దక్షిణాది ప్రాతినిథ్యం గణనీయంగా తగ్గిపోయే ప్రమాదం ఉంది. లోక్ సభ నియోజకవర్గాల పునర్విభజన జనాభా ప్రాతిపదికన 2026లో జరగాల్సి ఉంది. అలా జరిగితే దక్షిణాది నుంచి లోక్ సభ స్థానాలు తగ్గిపోయే అవకాశం ఉంది. అదే సమయంలో ఉత్తరాదిలో లోక్ సభ స్థానాల సంఖ్య భారీగా పెరిగే అవకాశం ఉంది. 2026లోజనాభా ప్రాతిపదికన నియోజకవర్గ పునర్విభజన జరిగితే.. ఐదు దక్షిణాది రాష్ట్రాలలో కలిపి 26లోక్ సభ నియోజకవర్గాలు తగ్గిపోతాయి. అదే ఉత్తరాది రాష్ట్రాలలో 31 స్థానాలు పెరుగుతాయి. ప్రపంచంలోనే జనాభా వేగంగా పెరుగుతున్న దేశంగా ఇంత కాలం అందరూ చెబుతూ వచ్చారు. అనతి కాలంలోనే జనాభా విషయంలో భారత్ చైనాను దాటేసి ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశంగా అవతరిస్తుందనీ అంచనాలు వేశారు. కానీ వాస్తవంగా భారత్ లో జనాభా తగ్గుతూ వస్తోంది. అది కూడా పూర్తిగా అన్ ప్రపోర్షనేట్ గా ఇందుకు అనేక కారణాలు ఉన్నాయి. ముఖ్యంగా ప్రభుత్వాలు కుటుంబ నియంత్రణ, కుటుంబ సంక్షేమం అంటే అమలు చేసిన పథకాలు దేశంలో జనాభా నియంత్రణ విషయంలో ప్రజలలో ఏదో ఒక మేరకు చైతన్యం తీసుకురావడమే. ఉత్తరాదితో పోలిస్తే ఈ చైతన్యం దక్షిణాదిలో ఎక్కువగా వచ్చింది. దీంతో ఉత్తరాదితో పోలిస్తే దక్షిణాదిలో జనాభా నియంత్రణ విజయవంతంగా అమలైంది. అయితే కేంద్రం మాత్రం అన్ని గ్రాంటులు, నిధులు, కార్యక్రమాలను జనాభా ప్రాతిపదికన రాష్ట్రాలకు కేటాయించడంతో కుటుంబ నియంత్రణ పకడ్బందీగా అమలు చేసిన దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరిగింది. ఈ విషయాన్ని దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులు పలు సందర్భాలలో కేంద్రానికి నిరసన రూపంలో తెలియజేశారు. కుటుంబ నియంత్రణ అమలు చేసిన రాష్ట్రాలకు ప్రోత్సాహకాలు ఇవ్వాల్సింది పోయి.. నిధుల్లో కొతేమిటని కూడా వారు పలు సందర్భాలలో నిలదీశారు. అదలా ఉంచితే.. ఇప్పుడు జనాభా ప్రకారం పునర్విభజన జరిగితే లోక్ సభ సీట్ల స్వరూపం పూర్తిగా మారుతుంది. ఉత్తరప్రదేశ్ , బీహార్, మధ్యప్రదేశ్ ,మహారాష్ట్ర, ఢిల్లీ రాష్ట్రాలకు సీట్లు బాగా పెరుగుతాయి. తమిళనాడు, కేరళ, ఆంధ్రప్రదేశ్ , ఒడిశా,తెలంగాణ సీట్లు తగ్గుతాయి. 1971లో నియోజకవర్గాల పునర్విభజన జరిగినపుడు పెద్ద రాష్ట్రాల్లో ఒక్కో లోక్ సభ నియోజకవర్గాని కి ఓటర్లు 10 లక్షల నుంచి 10.6 లక్షల వరకు ఉన్నారు. ఈ 40 ఏళ్లలో సీట్ల సంఖ్య మారలేదుగానీ ఓటర్లు పెరిగారు. 2016 జనాభానే ప్రాతిపదికగా తీసుకుంటే రాజస్థాన్ లో ఒక్కో ఎంపీ 30 లక్షల మందికి ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. అదే తమిళనాడులో ఇది 18 లక్షలు మాత్రమే. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ప్రకారం దేశంలో సంతానోత్పత్తి రేటు పడిపోయింది. ఆ సర్వే ప్రకారం 2015-16లో 2.2గా ఉన్న సంతానోత్పత్తి రేటు 2019-21 నాటికి 2.0కు పడిపోయింది. పునఃస్థాపన స్థాయి సంతానోత్పత్తి అనేది జనాభా ఒక తరం నుండి మరొక తరానికి సరిగ్గా భర్తీ చేసే స్థాయిని సూచిస్తుంది, తద్వారా స్థాయి తగినంత కాలం పాటు కొనసాగితే సున్నా జనాభా పెరుగుదలకు దారి తీస్తుంది. 1992-93, 2019-21 మధ్య కాలంలో దేశంలో టోటల్ ఫెర్టలిటీ రేటు 3.4 నుంచి 2కు పడపోయింది. ఈ విధంగా టిఎఫ్ ఆర్ పడిపోవడమన్నది పట్టణాలలో 1992-93లో 2.7 వుండగా అది 2019-21లో అది 1.6కి పడిపోయింది. అయితే ప్రజలు నివసించే ప్రాంతంతో సంబంధం లేకుండా ఈ సంతానోత్పత్తి రేటు 20-24 మధ్య వయస్కులలో అధికంగా ఉంటుందనీ, ఆ తరువాత వయస్సు పెరిగే కొద్దీ క్రమంగా తగ్గిపోతుందని ఎన్ ఎఫ్ హెచ్ సర్వేలన్నీ తేల్చాయి. మహిళల్లో సంతానోత్పత్తి రేటు తగ్గడానికి అనేక కారణాల్లో అ విద్య కూడా ఒకటి. ప్రాథమిక పాఠశాల చదువు లేని మహిళల కంటే చదువుకున్న వారి సంతానోత్పత్తి రేటు తక్కువగా వుందని తేలింది. చదువు లేని మహిళల్లో టోటల్ ఫెర్టిలిటీ రేటు 2.8 వుండగా, చదువుకున్న మహిళ ల్లో అది 1.8 గా వుంది. దేశంలో మతాల వారీగా చూస్తే, హిందూ మహిళల్లో టిఎఫ్ ఆర్ 1.94, ముస్లిం మహిళల్లో 2.2, క్రిస్టియన్ మహిళల్లో 1.88, బౌద్ధుల్లో 1.39గా వుంది. కాగా గ్రామీణ ప్రాంతాల్లో ఈ రేటు 1992-93లో 3.7 వుండగా అది 2019-21 కి 2.1 కి చేరుకుంది. ప్రస్తుతం భారత్ జనాభా సుమారు 140 కోట్లు వుంది. ఇది 2100 నాటికి 109 కోట్లు తగ్గే అవకాశం వుంది సర్వే పేర్కొంది ఇందుకు సంతానోత్పత్తి రేటు పడిపోవమే ప్రధాన కారణంగా నివేదికలు స్పష్టం చేశాయి. భారతదేశంలో స్త్రీల విద్య వ్యాప్తి చెందడంతో గర్భనిరోధక పద్ధతులు పెరుగుతాయని భావిస్తున్నారు. 2021లో భారత్‌లో సంతానోత్పత్తి 2.38 శాతం వుండగా 2100 నాటికి 1.6 శాతానికి పడిపోవచ్చు! 2030 నాటికి ప్రపంచం మొత్తం మీద వాతవరణంలో పెను మార్పులు సంభవిస్తాయని, ప్రజలు అస్సలు తట్టుకోలేని వేడిమి వుంటుందని, స్వచ్ఛమయిన నీరు లభించక ప్రజలు ఇబ్బందులు పడవలసి వస్తుందని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. అంతేగాక క్రమేపీ ప్రజల్లో రోగ నిరోధక శక్తి క్షీణిస్తుందనీ అన్నారు. ఫలితంగా ప్రజలు జబ్బుల బారిన పడి నానా ఇబ్బందులూ ఎదుర్కొంటారు. 1960లో భారత మహిళలు తమ జీవితకాలంలో కనీసం ఆరుగురు పిల్లల్ని కనగలిగే సామర్థ్యంతో ఉండేవారు. 2005 నాటికి ఇది ముగ్గురు పిల్లలకు పరిమితమైపోయింది. ఇదే ట్రెండ్ కొనసాగితే జాతీయ రాజకీయాలలో దక్షిణాది ప్రాతినిధ్యం నామామాత్రపు స్థాయికి పడిపోయే ప్రమాదం ఉందని పరిశీలకులు హెచ్చరిస్తున్నారు. జనాభా ప్రాతిపదికతో పాటు ప్రాంతీయ ప్రాతినిధ్యానికి గండి పడకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అంటున్నారు. ఉత్తరాది రాష్ట్రాలలో కూడా జనాభా పెరుగుదల రేటు మందగించినప్పటికీ.. అది దక్షిణాది రాష్ట్రాలతో పోలిస్తే చాలా తక్కువ.

# కమలానికి కాసుల వరద

న్యూఢిల్లీ, జూన్ 20, :బెల్లం చుట్టూ చీమలు చేరడం ఎలాగో, అధికార పార్టీల చుట్టూ బడా బాబులు. కార్పొరేట్ ఆసాములు చేరడం అలాగే సహజం. అలాంటప్పుడు, ఎనిమిదేళ్ళుగా కేంద్రంలో, ఇంచు మించుగా అంతే కాలంగా మరో పదహారు,పదిహేడు రాష్ట్రాలలో అధికారంలో ఉన్న బీజేపీ చుట్టూ పారిశ్రామిక వేత్తలు, కార్పొరేట్ శక్తులు చేరడం కూడా అంతే సహజం. అయితే ఇప్పుడు విషయం ఏమంటే రాజకీయ పార్టీల ఆదాయం లెక్కల్లో బీజేపే ప్రథమ స్థానంలో ఉందని, అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) ప్రకటించింది. అవును ఏడీఆర్ ప్రకారం దేశంలోనే అత్యంత సంపన్న పార్టీగా బీజేపీ అగ్రస్థానంలో నిలిచింది. రెండో స్థానంలో కాంగ్రెస్ ఉంది. 2020-21 సంవత్సర ఆదాయానికి సంబంధించిన గణాంకాలను ఏడీఆర్ విడుదల చేసింది. గతేడాదితో పోలిస్తే పార్టీల ఆదాయం భారీగా తగ్గింది.అవును,నిజమే. కరోనా దెబ్బ రాజకీయ పర్టీలను కూడా వదల లేదు కావచ్చును. అదలా ఉంటే 2020-21 సంవత్సరానికి గానూ ఎనిమిది జాతీయ పార్టీలు కలిపి రూ.1,373.78 కోట్ల ఆదాయాన్ని పొందాయని నివేదిక వెల్లడించింది. ఇందులో బీజేపే ఒక్కటే 55 శాతం మనీ ఎగరేసుకు పోయింది. అలా బీజేపీ ఖాతాలో రూ.752.33 కోట్లు చేరాయి. ఆ తర్వాత రూ.285.76 కోట్లతో కాంగ్రెస్ రెండో స్థానంలో ఉంది. 2019-20 ఆర్థిక సంవత్సరంతో పోల్చుకుంటే 79.24 శాతం మేర బీజేపీ ఆదాయం తగ్గింది. అంతకు ముందు సంవత్సరంలో రూ.3,623 కోట్లు కాగా తాజాగా రూ.752.33 కోట్లు మాత్రమే వచ్చాయి. కాంగ్రెస్ ఆదాయం కూడా గతంతో పోల్చితే 58.11 శాతం తగ్గింది. టీఎంసీ, ఎన్‌సీపీ, బీఎస్పీ, ఎన్పీపీ, సీపీఐ ఆదాయం కూడా భారీగానే తగ్గింది. అన్ని పార్టీల కంటే గరిష్ఠంగా ఖర్చు చేసింది. సుమారు రూ.566 కోట్ల మేర ప్రచారానికి వెచ్చించింది. రూ.180 కోట్ల ఖర్చుతో కాంగ్రెస్ తరువాతి స్థానంలో ఉంది. తృణమూల్ కాంగ్రెస్ రూ.93 కోట్లు ఖర్చు చేసింది.ఎందుకనో ఏడీఆర్ నివేదిక తెలుగు రాష్ట్రాల పార్టీల లెక్కలు చెప్పలేదు. కొంపతీసి తెలుగు రాష్ట్రాలను ఏలుతున్న పార్టీలను ఏడీఆర్ ప్రాంతీయ పార్టీలుగా భావించిందో ఏమో, అయినా తెరాస ఎంత రిచ్చో ... వేరే ఇంకెవరో చెప్పడం ఎందుకు, స్వయంగా పార్టీ అధ్యక్షులవారే పార్టీ ప్లేనరి వేదిక నుంచే టీఆర్ఎస్ సుసంపన్నమైన పార్టీగా పేర్కొన్నారు. టీఆర్ఎస్ పార్టీకి నిధుల కొరత లేదని తెలిపారు. తాను జాతీయ రాజకీయాల్లోకి వెళతామంటే నిధులు ఇస్తామని ఎంతోమంది ముందుకొచ్చారని కేసీఆర్ చెప్పుకొచ్చారు. టీఆర్ఎస్ పార్టీ దగ్గర రూ. 865 కోట్ల నిధులు ఉన్నాయని.. వాటిపై ప్రతి నెల 3.84 కోట్ల వడ్డీ వస్తోందని అన్నారు. ఆ వడ్డీ డబ్బు కూడా రూ.24 కోట్లు దాటిందని అన్నారు.ఇది కాక మరో వెయ్యి కోట్ల విలువ చేసే స్థిరాస్తులున్నాయని, ఆయనే చెప్పారు. సో.. తెలంగాణ రిచ్ స్టేట్, తెరాస రిచ్ పార్టీ .. కానీ, తెలంగాణ ప్రజలు మాత్రం కాదు. ఒక్కొకరి నెత్తిన లక్షన్నర వరకు అప్పుంది.

# ఇక ఒక్క ప్రాంతం నుంచే పోటీ

న్యూఢిల్లీ, జూన్ 20, :ఒకే అభ్యర్థి ఒకటి కంటే ఎక్కువ అసెంబ్లీ /లోక్ సభ స్థానాల్లో పోటీ చేయకుండా ఆంక్షలు విధించాలని, కేంద్ర ఎన్నికల సంఘం, 2004 నుంచే కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతోంది. అయితే, కారణాలు ఏవైనా, ప్రభుత్వాలు మాత్రం ఆ ప్రతిపాదనను పక్కన పెట్టాయి. అయితే ఇప్పుడు కేంద్ర ఎన్నికల సంఘం మళ్ళీ, మరోసారి అదే ప్రతిపాదనను ప్రభుత్వం ముందుంచింది. ఒక అభ్యర్థి ఒకటి కంటే ఎక్కువ స్థానాల నుంచి పోటీ చేయడంపై నిషేధం అయినా విధించండి లేదంటే, రెండు స్థానాల నుంచి పోటీ చేసిన అభ్యర్థి రెండు స్థానాలలో గెలిచి, ఏదో ఒక స్థానానికి రాజీనామ చేయవలసి వస్తే, సదరు అభ్యర్థి నుంచి భారీ జరిమానా వసూలు చేయాలని ఎన్నికల సంఘం సూచించింది. కేంద్ర న్యాయ శాఖ లెజిస్లేటివ్ సెక్రటరీతో ఎన్నికల సంస్కరణల పై జరిపిన చర్చల్లో ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్, ఈ ప్రతిపాదన చేశారు.. సుమారు ఇరవై ఏళ్ల క్రితమే వచ్చిన ఈ ప్రతిపాదనను ప్రభుత్వం ముందుకు మళ్లీ తీసుకొచ్చింది. ఒక అభ్యర్థి రెండు స్థానాల్లో పోటీ చేసి గెలిచినా.. ఒక స్థానం నుంచి రాజీనామా చేయక తప్పదు. అప్పుడు రెండవ స్థానానికి ఉపఎన్నిక అనివార్యమవుతుంది. ఉప ఎన్నిక ఎన్నికల నిర్వహణకు అయ్యే ఆర్థిక భారం ప్రభుత్వ ఖజానాపై పడుతోందని ఎన్నికల సంఘం తెలిపింది. అంతేగాక ఎన్నికల సమయంలో సిబ్బంది చాలా మంది అవసరమవుతున్నారని పేర్కొంది.రెండు స్థానాల్లో పోటీ చేసి గెలుపొందిన వారు ఒక స్థానానికి రాజీనామా చేస్తే జరిమానా విధించాలని సూచించింది ఈసీ. శాసనసభ, శాసన మండలి ఎన్నికల్లో పోటీ చేసి రాజీనామా చేసిన వారికి రూ.5 లక్షలు, లోక్‌సభకు పోటి చేసే అభ్యర్థులకు రూ.10 లక్షలు జరిమానాగా విధించాలని ప్రతిపాదించింది. 1996లో ప్రజా ప్రాతినిధ్య చట్టాన్ని సవరించి ఒక వ్యక్తి రెండు కంటే ఎక్కువ స్థానాల నుంచి ఎన్నికల్లో పోటీ చేయకుండా నియంత్రించారు. అంతకుముందు వరకు ఒక అభ్యర్థి ఎన్ని స్థానాల్లోనైనా పోటీ చేసే వీలుండేది. 1996 సవరణ తర్వాత ఒక అభ్యర్థి రెండు స్థానాలు మించి పోటీ చేయకుండా ఆంక్షలు విధించిన, పార్టీల ముఖ్య నేతలు రెండు స్థానాల్లో పోటీ చేస్తూనే, ఉన్నారు. 2014 లోక్ సభ ఎన్నికలలో ప్రధాని నరేంద్ర మోడీ స్వరాష్ట్రం గుజరాత్'లోని వడోదరా, ఉత్తర ప్రదేశ్'లోని వారణాసి స్థానల నుంచి పోటీ చేసి రెండు చోట్ల విజయం సాధించారు. ఆ తర్వాత వడోదర స్థానానికి రాజీనామా చేసారు. అలాగే, 2019లో రాహుల్ గాంధీ యూపీలోని అమేథి, కేరళలోని వయానార్ నియోజక వర్గాల్ నుంచి పోటీ చేసినా, అమేథిలో అయన ఓడి పోవడంతో రాజానామా చేయవలసిన అవసరం రాలేదు.ఇలా, కీలక నేతలు సైతం రెండేసి స్థానాల నుంచి పోటీ చేయడంతో ఉప ఎన్నికలు అనివార్యం అవుతూనే ఉన్నాయి. అసెంబ్లీ, లేదా లోక్ సభ ఎన్నికల్లో రెండేసి స్థానాల్లో పోటీ చేయడమే కాకుండా, పదవిలో ఉండగానే పార్లమెంట్ సభ్యులు అసెంబ్లీ ఎన్నికల్లో, అసెంబ్లీ సభ్యులు లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేయడం వలన కూడా ఉప ఎన్నికలు, అనవసర వ్యయం అనివార్య మవుతున్నాయి.

# అధిక సాంద్రత పత్తి సాగు పై అవగాహన

మధిర రూరల్ జూన్ 20 ప్రజా పాలన ప్రతినిధి: రైతువేదిక నందు నక్కలగరుబు మరియు సిరిపురం గ్రామాల నుండి అధిక సాంద్రత పత్తిలి పథకం కు ఎంపికైన రైతులకు ఈ అధిక సాంద్రత పత్తి సాగు పై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మధిర ప్రాంతీయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు లిడా. రుక్మిణి దేవి మరియు లిడా. వేణుగోపాల్ లి ఈ పత్తిలోఅధిక సాంద్రత విధానం కార్యక్రమానికి హాజరై రైతులకు అవగాహన కల్పించారు. అలాగే శాస్త్రవేత్తలు మాట్లాడుతూ ఈ అధిక



సాంద్రత పత్తి సాగు అనగా పత్తి సాగుకు భిన్నంగా మొక్కల మధ్య మరియు వరుసల మధ్య దూరం తగ్గించి ఎకరాకు ఎక్కువ మొక్కలు వచ్చే విధంగా అనగా వరుసల మధ్య 80సెంటీమీటర్లు మొక్కల మధ్య 20 సెంటీమీటర్లు (80లి20 %ఎిఎ%) విత్తుకుంటే 25000 మొక్కలు వస్తాయి. ఈ పద్ధతిలో మొక్కల సాంద్రత ఎక్కువ ఉండటం వల్ల ఎక్కడానికి 12 నుంచి 15 క్వింటాళ్లు దిగుబడి వచ్చే అవకాశం ఉన్నది. ఈ పద్ధతిలో మొక్కల పెరుగుదల నియంత్రించే హార్మోన్ మేపిక్వాట్ క్లోరైడ్(చమత్కర్) 5 శాతం పంట వేసిన 45 రోజు ,75 వ రోజు, 1 మిల్లీలీటర్ ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకుంటే మొక్కలు గుబురుగా పెరగక, కాయలు బరువుగా ఒకేసారి పత్తి తీతకు కు రావడం వల్ల అ పంటకాలం తగ్గి యాసంగిలో రెండో పంటకు అనువుగా ఉ ంటుంది .పంట తొందరగా చేతికి రావడం వల్ల గులాబి రంగు పురుగు ఉధృతి తగ్గుతుంది .అలాగే రైతులు ఆరుతడి పంటలను వేసుకోవడం వలన సుస్థిర దిగుబడులు పొందవచ్చునని తెలిపారు. ఈ విధానం లో వర్షాధార తేలికపాటి నేలలు అనుకూలంగా ఉ ంటాయి. ఈ కార్యక్రమంలో మధిర కొంగర వెంకటేశ్వరరావు , ఆత్మ కమిటీ చైర్మన్ రంగిశెట్టి కోటేశ్వరరావు , మండల రైతు బంధు సమన్వయ కమిటీ చైర్మన్ చావా వేణు , మండల వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు , నూజివీడు కంపెనీ డిస్ట్రిబ్యూటర్ రమణారెడ్డి , కృష్ణారావు , సింధూర్, వంశీకృష్ణ, కమల్ హాసన్ మరియు రైతులు పాల్గొన్నారు.

## వంగవీడు యుపిఎస్ పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాల వితరణ



మధిర రూరల్ జూన్ 27 ప్రజా పాలన ప్రతినిధి మండలం పరిధిలో సోమవారం నాడువంగవీడు ప్రాథమికోన్నత పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు ఈరోజు వంగవీడు గ్రామానికి చెందిన ఓబుల లక్ష్మారెడ్డి లలిత దంపతులు 10 వేలు రూపాయల విలువచేసే నోటు పుస్తకాలను అందజేశారు అదేవిధంగా ఓబుల ప్రతాపరెడ్డి రెండు వేల రూపాయలు విలువ చేసే రాతపుస్తకాలు వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వంగవీడు గ్రామ సర్పంచ్ బొగ్గుల. పద్మావతి , ఎంపీటీసీ అయిలూరి .రామకోటమ్మా, చైర్ పర్సన్ మూడు. సత్యంబాబు , గ్రామ కార్యదర్శి .రాకేష్ మరియు గ్రామ పెద్దలు వీరా రెడ్డి , జనార్ధనరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ రెడ్డి ,మరియు పాఠశాల ఉ పాధ్యాయుబృందం పాల్గొన్నారు.

## మండల పరిషత్ సర్వసభ్య సమావేశం



మధిర జూన్ 20 రూరల్ ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో సోమవారం నాడు ఎంపీ డీవో కార్యాలయం లోమండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ప్రజా పరిషత్ అధ్యక్షులు లింగాల కమల్ రాజు పల్లెలు పట్టణాలు పంచాయతీలో అభివృద్ధి టిఆర్ఎస్ ప్రభుత్వం ద్వారానే సాధ్యమవుతుందని దానికి నిదర్శనం గౌరవ ముఖ్యమంత్రి పంచాయతీలకు విడుదల చేస్తున్న నిధులు పల్లె ప్రగతి, వైకుంఠధామం ,ట్రాక్టర్, పల్లె ప్రకృతి వనాలు అనేక కార్యక్రమాల ద్వారా ప్రభుత్వం పెద్ద ఎత్తున పంచాయతీలకు ప్రాధాన్యత ఇస్తుందని ఆయన ప్రభుత్వనీ కొనియాడారు ఈ కార్యక్రమంలో ఎంపీపి మెండం లలితా మార్కెట్ కమిటీ చైర్మన్ నాగేశ్వరావు ఆత్మ కమిటీ చైర్మన్ రంగిశెట్టి కోటేశ్వరావు ఎంపీటీసీలు సర్పంచులు ఎంపీడీవో పలు శాఖల అధికారులు మొదలగు వారు పాల్గొన్నారు.

## వృద్ధులు దివ్యాంగులకు ఉచిత కృత్రిమ అవయవాల ఎంపిక గుర్తింపు శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి కార్పొరేటర్లు



మేడిపల్లి, జూన్20 (ప్రజాపాలన ప్రతినిధి) : ఉప్పల్ మున్సిపల్ సర్కిల్ పరిధిలోని రామంతాపూర్ గాంధీనగర్ మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్లో ఆలింకో సంస్థ హైదరాబాద్ సమన్వయంతో, జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో విభిన్న ప్రతిభావంతులు (దివ్యాంగులు ) సీనియర్ సిటిజన్లకు ఉచిత పరికరాలు ఉ పకరణములు మరియు కృత్రిమ అవయవాల ఎంపిక గుర్తింపు శిబిరం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి హాజరై ఉప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ అరుణ కుమారి, ప్రాజెక్ట్ ఆఫీసర్ రమాదేవి, కార్పొరేటర్లు బండారు శ్రీవాణి వెంకట్రావు, రజిత పరమేశ్వర్ రెడ్డి, చేతన హరీష్ లతో కలిసి ప్రారంభించారు. అనంతరం గ్రేటర్ హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మీ చిల్కానగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్, మాజీ కార్పొరేటర్ గంధం జోష్న నాగేశ్వరరావులతో కలిసి శిబిరాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగులు, వృద్ధులు ఆయా దివ్యాంగులను పరీక్షించే సంబంధిత డాక్టర్లు, టెక్నీషియన్లు, అధికారులు, మున్సిపల్ సిబ్బంది, మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, సింగిరెడ్డి ధన్పాల్ రెడ్డి, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు జనుంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, గడ్డం రవి కుమార్, గరిక సుధాకర్ పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘం గ్రామ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



జన్నారం రూరల్, జున్ 20, ప్రజాపాలన: మంచిర్యాల జిల్లా జన్నారం మండలం పోన్కల్ గ్రామంలో మున్నురు కాపు సంఘ గ్రామ కమిటీ ఎకాగ్రీవంగా ఎన్నుకున్నారు, గౌరవ అధ్యక్షుడు కస్తూరి భూమన్న, అధ్యక్షుడు గోపి రవీందర్, ఉపాధ్యక్షుడు బుడ్డా రామన్న, ప్రధాన కార్యదర్శి లెక్కల మల్లయ్య, కార్యదర్శులు అప్పాల జలపతి, దాసరి శ్రీనివాస్, ప్రచార కార్యదర్శులు దాసరి రాజన్న, మారుతి సంతోష్, కోషాదికారి పూదరి నర్సయ్య, ముఖ్యాసలహదారులు నాయిని లచ్చన్న, దాసరి సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులు గుంటుకు కొమురయ్య, కుక్కర రాజేందర్, అకుల శేఖర్, గుండా శ్రీధర్, కాశెట్టి మల్లేష్, దాసరి మురళి, సైన్లా మల్లేష్, ఉ ప్పు మల్లయ్య, భూతం శ్రీనివాస్ లు వున్నారు.


# ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

**బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు**

| | | | | |
|---|---|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | - | చేవెళ్ల | - | 9849526878 |
| నరోత్తమ్‌రెడ్డి | - | మేడిపల్లి | - | 9346970159 |
| వెంకటస్వామి | - | మంచిర్యాల | - | 9515048103 |
| ఎం. గైబులు | - | వికారాబాద్ | - | 9704570475 |
| టి.రాంబాబు | - | శేర్లింగంపల్లి | - | 6301925113 |
| సత్య కిషోర్ | - | అమీర్‌పేట | - | 6309723472 |
| బోడ మనోహర్ నంద | - | కరీంనగర్ | - | 9492927684 |
| రాజేందర్ ప్రసాద్ | - | ఖమ్మం | - | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | - | మధిర | - | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | - | పాలేరు | - | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | - | మయూర్ సెంటర్ | - | 9160400339 |
| మాలేడు నరేందర్ | - | ఖమ్మం రూరల్ | - | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | - | ఖమ్మం టౌన్ | - | 9948327333 |
| పసుపులేటి ఈశ్వర్‌తేజ | - | మధిర రూరల్ | - | 6305269141 |
| ఆర్.శ్రీనివాస్ | - | ఎర్రుపాలెం మండలం | - | 8501020885 |
| బుక్య.శ్రీను | - | బోనకల్ | - | 8688810293 |
| సి.మల్లేష్ | - | ఇబ్రహీపట్నం | - | 9618028334 |
| సాయికృష్ణ | - | వైరా | - | 9951486635 |
| దుంపాల రాజేష్ | - | మేడ్చల్ | - | 9000178307 |
| వై.నర్సింహులు | - | తాండూరు | - | 7207677049 |
| డి.ప్రవీణ్ కుమార్ | - | కొడంగల్ | - | 9866027635 |
| టి.సురేష్ చారీ | - | ఆసిఫాబాద్ | - | 9000983108 |
| డి.భాస్కర్ | - | బెల్లంపల్లి | - | 9440018863 |
| ఐ.నర్సింహయ్య | - | జన్నారం రూరల్ | - | 9493314399 |
| గొట్టె సురేందర్ | - | మంచిర్యాల టౌన్ | - | 9248528680 |
| గొడ్లబాబూరావు | - | తల్లాడ | - | 9848236015 |


## రైతుబంధు డబ్బులు వెంటనే ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్

**రైతు సంఘం నాయకులు ఆమన్ గంటి వెంకటేష్**



ఇబ్రహీంపట్నం జూన్ 20 ప్రజాపాలన ప్రతినిధి :రంగారెడ్డి జిల్లా రైతు సంఘం నాయకులు సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పంట సహాయం కోసం పంపించేసే రైతుబంధు డబ్బులు ఎంతవరకైనా మంజూరు చేయడం లేదని కానీ ఇప్పటికే పీఎం కిసాన్ పథకానికి చెందిన డబ్బులు సరైన సమయంలో బ్యాంకు ఖాతాలో జమ అయిపోయాయని ప్రభుత్వం వెల్లడించింది రైతుల కొద్ది పాటి వర్షాలు కురవడంతో భూములు సాగు చేసుకుంటున్నారు. అయినా కానీ ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం రైతుల బ్యాంకు ఖాతాల్లో రైతుబంధు డబ్బులు జమ చేయలేదని ఎద్దేవా చేశారు. ఈ ఏడాది మరింత ఆలస్యం కావడంతో రైతుబంధు డబ్బుల కోసం ఎదురుచూస్తున్నానని గతంలో రైతులకు ఇలాంటి లోటులేకుండా చూసుకుంటామని రైతులకు అన్ని విధాలా ఆదుకుంటామని గొప్పలు చెప్పుకునే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులతో చెలగాటం ఆడుతున్నారని. లక్ష రూపాయల లోపు రుణాలు పూర్తిస్థాయిలో మాఫీ చేస్తామని గొప్పలు చెప్పి ఏళ్లు గడుస్తున్నా ఇప్పటి వరకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయలేదన్నారు వెంటనే ప్రభుత్వం స్పందించి రైతుబంధు డబ్బులు మంజూరు చేసి రైతుల ఖాతాల్లో జమ చేయాలని పూర్తిస్థాయిలో రుణమాఫీ చేసి కొత్త రుణాలు రైతులకు ఇవ్వాలని అన్ని విధాల ఆదుకోవాలని రైతు సంఘం తరఫున డిమాండ్ చేస్తున్నాం లేనిపక్షంలో రాబోయే రోజుల్లో రైతులు ప్రభుత్వానికి గుణపాఠం చెప్పే రోజులు దగ్గరపడ్డాయని అదే విధంగా రైతులు పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ఆయన తెలిపారు కనీసం వృద్ధులకు కొత్త పింఛన్లు కూడా ఇవ్వలేదని రైతు సంఘం నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు,


## యోగతోనే సంపూర్ణ ఆరోగ్యం..

**జనశిక్షన్ సంస్థాన్ డైరెక్టర్ వై. రాధాకృష్ణ**



తల్లాడ, జూన్ 20 (ప్రజాపాలన న్యూస్): ప్రపంచ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఖమ్మం జిల్లా జనశిక్షన్ సంస్థాన్ ఆధ్వర్యంలో వివిధ గ్రామాలలో బీరోలు, సుబ్లేడు, బంచోడు, నాయకన్ గూడెం, పొద్దుటూరు, బస్వాపురం, టి యల్ పేట, గుబ్బగుర్తి, కొత్త వెంకటగిరి, కుప్పెనకుంట్ల, ఖమ్మం లో నిర్వహిస్తున్న ఉచిత స్వయం ఉపాధి కల్పన సెంటర్స్ లో యోగ దినోత్సవ అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా యోగ యొక్క విశిష్టత గురించి వివరించారు. అనంతరం జేఎస్ఎస్ ఖమ్మం జిల్లా డైరెక్టర్ వై. రాధాకృష్ణ మాట్లాడుతూ ప్రతి రోజు యోగ చేయడం వలన అన్ని రకాల వ్యాధుల నుండి, చెడు వ్యాసనాలనుండి, మానసిక రుగ్మాతల నుండి ప్రతికూల పరిస్థితులనుండి బయట పడి సంతోషంగా జీవితంను కొనసాగించవచ్చునన్నారు. భారత ప్రధాని నరేంద్రమోడీ ఆదేశాలతో "ఆజాదీ కా అమృత్ మహోత్సవం అనేభాగంలో ఈ గొప్ప వేడుక సందర్భంగా మనమందరం ప్రతి రోజు యోగ చేద్దాము, అందరమూ సంతోషంగా ఉందాము అని ప్రతిజ్ఞ చేద్దాం అని జె యస్ యస్ సెంటర్ లలో లబ్ధిదారులకు డైరెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో రిశోర్స్ పర్సన్స్ కవిత, జాస్మిన్, కైరున్నిసా బేగం, రమాదేవి, వైష్టవి, మహిళా మండలి అధ్యక్షులు రజియా పాల్గొన్నారు.

## వైయస్ షర్మిళకు మెమెంటో అందించిన నంబరి ఓంకార్ కార్తీక్



మధిర జూన్ 20 ప్రజాపాలన ప్రతినిధి :100 రోజులు ప్రజల మధ్య ఉంటూ "ప్రజాప్రస్థానం పాదయాత్ర"లో ప్రజల మధ్య తిరుగుతూ పాదయాత్ర లో దూసుకుపోతున్న %టూ% షర్మిళ కు సోమవారం ఖమ్మం జిల్లా వైరా కి చెందిన వైస్ ఆర్ టిపి స్టేట్ యుత్ కొ ఆర్డినేటర్ నంబరి ఓంకార్ కార్తీక్ 100 రోజులు పాదయాత్ర మెమెంటో అందించారు,ఈ సందర్భంగా నంబరి ఓంకార్ కార్తీక్ మాట్లాడుతూ ప్రజాసమస్యలపై ప్రశ్నించే గొంతుకై టి ఆర్ ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ వైస్ షర్మీళ పాదయాత్ర కు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు అని అన్నారు.

## ఐ.ఐ.ఐ.టీ బాసర విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

**బహుజన సాధికారత సమితి**

**వ్యవస్థాపక అధ్యక్షుడు గంధం పుల్లయ్య**



బోనకల్, జూన్ 20 ప్రజా పాలన ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో నిర్మల్ డిస్ట్రిక్ట్ లో బాసర ఐఐటి లో చదువుతున్న విద్యార్థుల కనీస వసతుల కోసం గత వారం రోజుల నుంచి నిరసనలు తెలియ చేస్తున్న విద్యార్థులకు మద్దతుగా బహుజన సాధికారత సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు గంధం పుల్లయ్య సామాజిక ఉద్యమ నేత బాసర ఐ.ఐ.ఐ.టీ విద్యార్థుల సమస్యలు పరిష్క రించాలని ప్లకార్డు తో నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి బార్లు, వైన్స్ మీద వున్న శ్రద్ధ విద్య వ్యవస్థ మీద లేదని , విద్య వ్యవస్థ మీద తెరాస ప్రభుత్వానికీ చిత్త శుద్ధి ఉంటే తక్షణమే బాసర ఐఐటీ విద్యార్థుల న్యాయపరమైన పన్నెండు డిమాండ్లను తీర్చాలని, ఏదైతే విద్యార్థులు కోరుకుంటున్నారో పన్నెండు డిమాండ్లను తీరుస్తాము అని విద్య శాఖ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి ప్రభుత్వం తరుపున లిఖిత పూర్వక హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.


## అఖిలపక్షం ఆధ్వర్యంలోమిర్చి రైతులు రాస్తారోకో



మధిర జూన్ 20 ప్రజాపాలన ప్రతినిధి కూరగాయల మార్కెట్ ను మధిర మిర్చి మార్కెట్ వద్దకు తరలించి మిర్చి రైతులకు స్థలం లేకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపిస్తూ సోమవారం విజయవాడ రోడ్ లో రైతులు నిరసన వ్యక్తం చేశారు విషయం తెలుసుకున్న అఖిలపక్ష నేతలు రైతులు చేస్తున్న రాస్తారోకో కి మద్దతు ప్రకటించారు ఈ సందర్భంగా ప్రతిపక్షాలకు చెందిన నాయకులు సూరం శెట్టి కిషోర్, బెజవాడ రవి బాబు మందా సైదులు మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన రైతు బజార్ కూరగాయల మార్కెట్ ను ఊరికి దూరంగా ఉన్న మార్కెట్ యార్డులో ఏర్పాటు చేయటం వల్ల పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు అంతే కాకుండా ప్రజలకు దూరంగా కూరగాయల మార్కెట్ ఏర్పాటు చేయడంవల్ల వ్యాపారం లేక వ్యాపారులు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ఇదిలా ఉండగా ఇప్పటికే మార్కెట్ యార్డులో మిర్చి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని వారు తెలిపారు ఒకవైపు మిర్చి మార్కెట్ మరోవైపు రైతు బజార్ ఏర్పాటు చేయడంవల్ల ఇరువర్గాలకు ఇబ్బందిగా ఉందని వారు తెలిపారు అధికారులు తక్షణమే స్పందించి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా రైతు బజార్ ను ఏర్పాటు చేయాలని మిర్చి మార్కెట్ లో యధావిధిగా మిర్చి అమ్మకాలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..

## జై ఆంధ్రా - ముఖ్యమంత్రి పివి



**బిఎస్. రాములు**
సామాజిక వేత్త
బిసి కమీషన్ మాజీ ఛైర్మన్

***బట్టలషాపు నుండి విద్యావంతుడిగా:***

అదేసమయంలో చింతామణి చెఱువు నుండి గుడికి వెళ్ళే దారిలో ఒక బట్టల షాపు యజమాని కొడుకు స్నేహితుడయ్యాడు. అతని పేరు మంచాల గంగాధర్ డిటిఎఫ్ టీచర్స్ యూనియన్ నాయకుడుగా ప్రసిద్ధి చెందాడు. తండ్రి వెంట ఆయన ధర్మపురిలో బట్టలషాపులో సహాయకుడిగా ఉండేవాడు. స్నేహం కుదిరిన తర్వాత ఊరికే ఉండడం ఎందుకు? ఈవినింగ్ కాలేజే కదా చదువుకో అని చెప్పాను. అప్పటికి ఆయన ఎస్ఎస్‌సి పాసై ఉన్నాడు. తండ్రి పెళ్ళి చేసుకొమ్మని పోరాటం. ఈయన వద్దని సంఘర్షణ. అలా గంగాధర్ ఈవినింగ్ కాలేజీలో మాకు రెండేళ్ళు జూనియర్‌గా ఎంట్రన్స్ డీఓఎల్, బీఓఎల్ చేస్తూ వచ్చాడు. వాళ్ళ నాన్న కొడుక్కు షాపు అప్పగించి లక్సెట్టిపేటలో మరో షాపు పెట్టాడు. బీఓఎల్ అయ్యాక గంగాధర్ ఎమ్.ఎస్. చదువుదామని కాకతీయ యూనివర్శిటీలో చేరాడు. అంతకుముందే షాపు నడపలేనని మూసివేశాడు. పాత బాకీలన్నీ వసూలు చేశాడు. ఆయన ఊరు వదిలినా, ఆ స్నేహం జీవితమంతా కొనసాగుతూనే వచ్చింది. సహదేవ్, నేను వంట చేసుకుంటూ ఉంటుంటే ఇది చాలదన్నట్టు సహదేవ్ అన్న అనుమాండ్ల ధర్మయ్య ఒక డొక్కు టెంపో కొనుక్కొని ధర్మపురికి, లక్సెట్టిపేటకు ట్రిప్పులు కొట్టడానికి తెచ్చుకున్నాడు. అప్పుడు ధర్మపురికి, లక్సెట్టిపేటకు బస్సులు ఉండేవి కావు. ప్రయాణం చాలా కష్టంగా ఉండేది. అందుకని టెంపోతో జారకొడుతూ ఆదాయం సంపాదించ వచ్చని ఆలోచించాడు. అన్నను ఏమనడానికి లేదు. చిన్న గది చాలక ఇల్లు కాళీ చేశాను. పాలెపు నరహరి ఇంట్లో కిరాయికి మారాను. పాలెపు నరహరి కరెంటు పని చేస్తుండేవాడు. వనమాల ధర్మయ్య, సహదేవ్, నేను కలిసి కొంతకాలం వంట చేసుకుంటూ కలిసి ఉండేవాళ్ళం. అప్పుడే కోరుట్ల నుండి మామిడిపల్లి గంగరాజం డీఓఎల్ చదవడం కోసం ధర్మపురి చేరాడు. ఆర్ఎస్ఎస్ శాఖను నడిపించడం చేశాడు. నా బాధ్యత కొంత తగ్గింది.

***ఉద్యోగాలపై నిరాశతో కొత్తతరం:***

ప్రత్యేక తెలంగాణ ఉద్యమం చూస్తూ కొత్తతరం ప్రభుత్వ ఉద్యోగాల పట్ల నిరాశకు గురవుతూ వచ్చారు. అప్పటినుండి కొత్తతరం ఉద్యోగాలు దొరకవు అని, చదువుపట్ల కూడా అశ్రద్ధ చేశారు. బాగా చదవాలి. బాగా మార్కులు రావాలి అనే దృష్టి తగ్గిపోయింది. అలాంటి తొలితరానికి ప్రతినిధి కాకుస్తం మధుసూధన్. మమ్మల్ని చూసి, మా నిరుద్యోగం చూసి మధుసూధన్‌కు మొదట్నించి ప్రభుత్వ ఉద్యోగం మీద ఆశ లేదు. మీకే లేదు. నాకేడ వస్తది? అని వైరాగ్యం మాటలు మాట్లాడేవాడు. ఆ సమయంలో నిజంగానే మేం చాలామందిమి ఉద్యోగాలకు వెంపర్లాడుతున్నాం. వీక్షిస్తున్నాం. ప్రభాకర్ ఆర్టీసిలో టిటిఐ పోస్ట్ వస్తుందని చూస్తున్నాడు. శ్రీరామ్‌సాగర్ కెనాల్ వర్క్స్ కాంట్రాక్టర్‌గా పనిచేస్తున్నాడు. జావా సైకిల్ మోటర్‌మీద గిర్రగిర్ర తిరిగేవాడు. నేను తెలుగు పండిట్ ఉద్యోగం కోసం చూస్తుండేవాడిని. ఇవన్నీ చూసి తాను ఉద్యోగం కోసం చూడ్డంలేదని అంటుండేవాడు మధుసూధన్. మరి ఏం చేసుకొని బతుకుతావ్ అని అన్నలు అడిగేవారు. అనేక చర్చలు సంప్రదింపుల తర్వాత ఇంటికి ఎదురుగా ఉన్న షాపులో కిరాణా షాపు పెట్టాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. కొంత బంగారం, వెండి అన్నీ కిరాణా షాపుకు పెట్టుబడి సమకూర్చడం జరిగింది. జగిత్యాలలో హోల్‌సేల్ షాపునుండి సరుకు తీసుకురావడం, జగిత్యాలలోని హోల్‌సేల్ షాపు ఫ్రెండ్స్ కిరాణా స్టోర్‌లో తీసుకువచ్చేవాళ్ళం. అప్పటికే నాకున్న రకరకాల వ్యాపారాల అనుభవంతో కిరాణా షాపు ఎలా నడపాలో చెప్పి కొంతకాలం ఆయనతోపాటు షాపులో కూర్చునేవాడిని. అలా సాన్నిహిత్యం పెరిగింది. మధుసూధన్ పెద్దన్న కాకుస్తం నారాయణ, పిల్లవాడు బుద్ధిమంతుడు అని, తనకు తెలిసిన పెళ్లి సంబంధాలు తీసుకువచ్చాడు. ధర్మపురిలో కాకుస్తం మధుసూధన్ పెద్దన్న ద్వారా సింగరేణిలో పనిచేసే మంచిర్యాల, మందమర్రి మధ్య గల బొక్కలగుట్టకి చెందినవారినుంచి ఒక సంబంధం వచ్చింది. పేపర్ ఏజెంట్‌గా ఉంటూ ఒక పూటంతా పొరుగూరికి పెళ్ళిచూపులకు వెళ్ళడం చాలా కష్టం. అయినా వీలు చూసుకుని వారివెంట వెళ్ళాను. అమ్మాయి చాలా చక్కగా ఉంది. చక్కని లంగా, ఓణీలతో ఆకర్షణంగా ఉండింది. నలుగురైదుగురు అన్నదమ్ములు, ఒక్కతే గారాల చెల్లె. అమ్మాయి బాగుందని మెచ్చాను. కానీ తర్వాత తెలిసింది అమ్మాయి నన్ను మెచ్చలేదని. అప్పటికే నేను పెళ్ళి చూపుల్లో పదిహేడోవాటిని అట. ఆ అమ్మాయి అలా ఎవరినీ మెచ్చడం లేదట. చివరకు ఇరవైరెండో సంబంధాన్ని అన్నలు బాగా కోపానికి వచ్చి చెప్తే ఒప్పుకుందట. ఆ అమ్మాయి అక్క బిడ్డను ఇస్తామని వాళ్ళ బావ కబురు చేశాడు. ఆ అమ్మాయిని చూశాను. మరీ చిన్నపిల్ల అనిపించింది. అదేమాట అన్నాను. తండ్రి ఎంతో బతిమిలాడాడు. ఆడపిల్లలు తొందరగా పెరుగుతారు అని ఒక తీరుగా ప్రాధేయపడ్డారు. నేను అంగీకరించలేక పోయాను. పిల్లవాడు చాలా బుద్ధిమంతుడు, మంచిగ పనిచేసుకొని బతుకుతున్నాడు. రేపు ఉద్యోగం వస్తుంది. చక్కగా బతుకుతారు అని ఆ అమ్మాయి తండ్రి ఆలోచన.

**(మిగతాభాగం రేపటి సంచికలో..)**

# జే.పీదర్గాను దర్శించుకున్న వైయస్సార్ తెలంగాణ పార్టీ రాష్ట్ర నాయకుడు మాదగోని జంగయ్య గౌడ్

**తెలంగాణ రాష్టానికి తొలి మహిళ ముఖ్యమంత్రి వైయస్ షర్మిల కావాలని ప్రత్యేక ప్రార్థనలు**



ఇబ్రహీంపట్నం జూన్ 20 ప్రజాపాలన ప్రతినిధి :మంచాల మండలం వైయస్ షర్మిల చేపట్టిన ప్రజా ప్రస్థానం పాదయాత్ర మొదలు పెట్టి 100.రోజులు 1300కిలోమీటర్లు పూర్తి అయిన సందర్భంగా రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ సమీపంలో ఉన్న జేపీ దర్గాను సందర్శించి దట్టి కప్పి వైయస్ షర్మిల చేపట్టిన మహా ప్రజా ప్రస్థానం పాదయాత్ర విజయవంతం కావాలి తెలంగాణ రాష్టానికి తొలి మహిళా ముఖ్యమంత్రి గా వైయస్ షర్మిల కావాలి అని ప్రత్యేక ప్రార్థనలుచేసినా వైయస్సార్ తెలంగాణ పార్టీ రాష్ట్ర నాయకుడు మాదగోని జంగయ్య గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసు కోవటానికి తెలంగాణ మహా ప్రజా ప్రస్థానం పాదయాత్ర పేరుతో మొదలు పెట్టి తెలంగాణ రాష్ట్రంలో మళ్ళీ రాజన్న రాజ్యం రావాలి స్వర్గీయ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర రెడ్డి చేసిన సంక్షేమ పథకాలు మళ్ళీ కోన సాగాలి అని దృహ సంకల్పం తో ప్రతి గ్రామం తిరుగుతూ ఎండ అనక వాన అనక పాదయాత్ర చేస్తూప్రజా సమస్యలు తెలుసు కుంటు ఎక్కడైతే ప్రజా సమస్య ఉందో అక్కడి నుండే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పై పోరాటం చేస్తూ తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వాని ము చెంట్టలు పట్టేస్తున్న ఏకైక డైనమిక్ మహిళ నాయకురాలు వైయస్ షర్మిల అన్నారు మహా ప్రజా ప్రస్థానం పాదయాత్ర లో భాగంగా వైయస్ షర్మిల ఏ గ్రామం వెళ్లిన ప్రజలు పెద్ద ఎత్తున బ్రామ్మ రథం పడుతూ వైయస్ షర్మిలకు ప్రజలు తమ తమ సమస్యలు చెప్పుకుంటూ మళ్ళీ మా ఊరికి మా రాజన్న వచ్చి నట్టు ఉంది అని ప్రజలు షర్మిల తో ముచ్చటిస్తూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు తెలంగాణ రాష్ట్రం లో రాజన్న బిడ్డ వైయస్ షర్మిలకు ప్రజల నుండి పెద్ద ఎత్తున ఆదరణ వస్తుంది రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రనికి తొలి మహిళ ముఖ్యమంత్రిగా వైయస్సార్ తెలంగాణ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిల పదవి బాధ్యతలు చేపట్టటం ఖాయం అన్నారు ఈ కార్యక్రమంలో హనుమంతుల. అశోక్ గౌడ్ నందగిరి. శ్రీశైల గౌడ్ సంతోష్ తుళ్ళ.రాజేశ్వర్ గౌడ్ పల్స.అరవింద్ గౌడ్ కృష్ణ గౌడ్ లచ్చి నారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# పులుమద్ది గ్రామంలో అక్షరాభ్యాసం

**సర్పంచ్ తిమ్మాపురం మాధవరెడ్డి**



వికారాబాద్ బ్యూరో జూన్ 20 ప్రజాపాలన : నేటి బాలలను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు అహర్నిశలు కృషి చేయాలని పులుమద్ది గ్రామ సర్పంచ్ తిమ్మాపురం మాధవరెడ్డి పిలుపునిచ్చారు. సర్కారు బడులు కార్పోరేట్ బడులకు ఏ మాత్రం తీసిపోని విధంగా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఆకాంక్షించారు. సోమవారం వికారాబాద్ మండల పరిధిలోని పులుమద్ది గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో అక్షరాభ్యాస కార్యక్రమంలో భాగంగా 23 మంది విద్యార్థులకు శ్రీకారంతో అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ నేటి సమాజానికి అనుకూలమైన విద్యను సర్కారు బడుల్లో అందించగలిగితే ప్రైవేట్ పాఠశాలల గడప తొక్కరని విశ్వాసం వ్యక్తం చేశారు. సర్కారు బడుల్లో చదివే ప్రతి పిల్లవాడు పేద కుటుంబం నుంచి వచ్చిన వారేనని గుర్తు చేశారు. సర్కారు బడుల్లోని నాణ్యమైన విద్యను చూసి ప్రతి తల్లిదండ్రి అబ్బుర పడాలని స్పష్టం చేశారు. విషయ పరిజ్ఞానంలో ఎంతో విజ్ఞానాన్ని సంపాదించిన ఉపాధ్యాయులు తమ విద్యార్థులను తమకంటే ఉన్నతులుగా తీర్చిదిద్దాలని కోరారు. నేటి చిన్నారులకు క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు. సర్కారు బడుల్లో మౌలిక వసతులతో పాటు విద్యార్థులకు ఉచితంగా యూనిఫామ్ పాఠ్యపుస్తకాలు కల్పిస్తుండడంతో ఈ అవకాశాన్ని తల్లిదండ్రులు అందిపుచ్చుకోవాలని హితవుపలికారు. మొక్కై వంగనిది మానై వంగుతుందా అని సభా వేదికగా చమత్కరించారు. బాల్యములో నేర్పిన విద్యనే అతని భవిష్యత్తుకు పునాదిగా మారుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ బోయిని శ్రీనివాస్ ముదిరాజ్, ప్రధానోపాధ్యాయులు శ్రీలత, ఎస్ఎంసి చైర్మన్ రాజు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు కవిత, రేణుక, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**వికారాబాద్ జిల్లా కలెక్టర్ నిఖిల**



వికారాబాద్ బ్యూరో జూన్ 20 ప్రజాపాలన :ప్రజావాణిలో వచ్చిన భూ సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు సంబంధిత తహసీల్దార్లు తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ నిఖిల ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన సమస్యల పరిష్కారం కొరకు 140 ఫిర్యాదులు స్వీకరించినట్లు, వాటి పరిష్కారం నిమిత్తం చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. గత నెల 15 రోజులుగా పల్లె ప్రగతి, పట్టణ ప్రగతితో పాటు ఇతర అత్యవసర పనుల కారణంగా కమిటీ సమావేశాలు నిర్వహించనందున దాదాపు 1900 జిఎల్ఎం కేసులు పెండింగ్ లో ఉన్నాయని వీటి పరిష్కారం కొసం మండలాల వారిగా కమిటీ సమావేశాలు నిర్వహించి త్వరగా భూ సమస్యలు పరిష్కరించునున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈనెల 30 వరకు ప్రతి పెండింగ్ దరఖాస్తు వివరాలు సిద్ధం చేసి అందజేస్తే జులై, 1 వరకు అన్ని దరఖాస్తులు క్లియర్ చేసేందుకు వీలు పడుతుందన్నారు. జిల్లాలో సర్వే సమస్యలు, ఫారెస్ట్ భూ సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలని తహసీల్దార్లను ఆదేశించారు. సర్వేయర్లను పిలుపించుకొని ఇట్టి పెండింగ్ పనులను ఆన్ లైన్ లో అప్లోడ్ చేసినట్లయితే క్లియర్ చేయుటకు వీలు పడునని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారిని విజయకుమారి, జిల్లా అటవీ శాఖ అధికారి వేణుమాధవ రావు, జిల్లా సర్వే అండ్ ల్యాండ్ ఏడి రాంరెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి అమరేందర్, అన్ని మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

# మాదిగల సంగ్రామ పాదయాత్రతో మాదిగలలో నూతన ఉత్సాహం

**మాదిగల అంతిమ లక్ష్యం ఎస్సీ వర్గీకరణ ఎమ్మార్పీఎస్**



మధిర జూన్ 20 ప్రజా పాలన ప్రతినిధి సోమవారం నాడు ఎమ్మార్పీఎస్ఆధ్వర్యంలోమాదిగల సంగ్రామ పాదయాత్ర మధిరకు రాక మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈనెల తిరుమలాయపాలెం ప్రారంభమైన మాదిగల సంగ్రామ పాదయాత్ర 14వ రోజు గా మధిర మండలం సిరిపురం గ్రామానికి చేరుకుంది ఈ మాదిగల సంగ్రామ పాదయాత్రకు సిరిపురం మాదిగ ప్రజలు ఘన స్వాగతం పలికారు అనంతరం ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ కూరపాటి మాదిగ మాట్లాడుతూ ప్రతి రాజకీయ పార్టీ మాదిగలను మోసం చేసిందని వాటికి చెప్పక తప్పదని హెచ్చరించారు అధికారంలోకి వచ్చిన బిజెపి వంద రోజుల్లో వర్గీకరణ చేస్తానని మాదిగలను మోసం చేసిన బిజెపి ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని హెచ్చరించారు జూన్ 2వ తారీఖున జరుగు సడక్ బంద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వర్గీకరణ తోనే మాదిగలకు భవిష్యత్తు ఉంటుందని తెలియజేశారు. మాదిగ సంగ్రామ పాదయాత్ర బృందం వరంగల్ జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు శాంతి సాగర్ మాదిగ నేలకొండపల్లి ఎమ్మార్పీఎస్ నాయకులు తోలు సురేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలక నాగరాజు మాదిగ, ఎం ఎస్ ఎఫ్ మధిర మండల నాయకులు వేల్పుల పవన్ కళ్యాణ్ మాదిగ, కనక పూడి శ్రీను మాదిగ దేవదాస్ మాదిగ ఆశీర్వాదం మాదిగ వెంకన్న మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# నేడు డయల్ బస్ డిపో మేనేజర్



వికారాబాద్ బ్యూరో జూన్ 20 ప్రజాపాలన : 21 జూన్ 2022 మంగళవారం మధ్యాహ్నం 12 గంటల నుండి ఒంటి గంట వరకు టిఎస్ఆర్టీసి వికారాబాద్ డిపో మేనేజర్ మహేష్ కుమార్ తో డయల్ యువర్ డిఎం కార్యక్రమం ఉంటుందని డిపో మేనేజర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వికారాబాద్ పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆర్టీసీ కి సంబందించిన సలహాలు, సూచనలు ఫోన్ ద్వారా డిఎంకు డయల్ చేయాలని సూచించారు. డిపో మేనేజర్ ఫోన్ నంబర్ 9959226252.

# వర్షితను ఆశీర్వదించిన టిఆర్ఎస్ నాయకులు..



తల్లాడ, జూన్ 20 (ప్రజాపాలన న్యూస్): తల్లాడ మండలంలోని నూతనకల్లు గ్రామానికి చెందిన గణేశుల నరసింహారావు మనవరాలు వర్షిత ఓణీల అలంకరణ వేడుక సోమవారం కల్లూరు ఫంక్షన్ హాలులో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిఆర్ఎస్ పార్టీ నాయకులు తుమ్మలపల్లి రమేష్, పొన్నం కృష్ణయ్య హాజరై చిన్నారికి అక్షింతలు వేసి ఆశీర్వదించారు. స్థానిక నేత గణేశుల రవి ఆధ్వర్యంలో నాయకులంతా హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట గోవిందు నరసింహారావు, ముస్లిం మైనార్టీ నాయకులు షేక్. యాకూబ్ పాషా, కోసూరి రామారావు ఉన్నారు.

# అంబేద్కర్ నగర్ లో నక్షలో ఉన్న డొంక ఆక్రమణ ..



తల్లాడ, జూన్ 20 (ప్రజాపాలన న్యూస్):తల్లాడ మండలంలోని అంబేద్కర్ నగర్ గ్రామంలో కొంతమంది గ్రామస్తులు ప్రభుత్వ స్థలంలో ఉన్న డొంకను ఆక్రమించుకుంటున్నారని గ్రామ సర్పంచ్ జొన్నలగడ్డ కిరణ్ బాబు తెలిపారు. ఆర్ అండ్ బి రోడ్డు నుండి మర్సకట్ల రవికుమార్ వరకు ఉన్న 33 అడుగుల డొంకను బొల్లెద్దుల రాజు, మేరమ్మ, మర్సకట్ల రవి కుమార్ ఆక్రమించుకుంటున్నారని ఆరోపించారు. అదేవిధంగా ఆ డొంకలో హరితహారంలో భాగంగా నాటిన మొక్కలను జేసీబీ ద్వారా తొలగించారన్నారు. ఈ విషయమై గ్రామ కార్యదర్శి సంబంధిత వారికి నోటీసులు ఇచ్చినప్పటికీ వాటిని తీసుకోకుండా గొడవలకు పాల్పడుతున్నారని తెలిపారు. తక్షణమే విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

# చిన్నారిని ఆశీర్వదించిన మట్టా దయానంద్..



తల్లాడ, జూన్ 20 (ప్రజాపాలన న్యూస్):తల్లాడ మండలం నూతనకల్ గ్రామానికి చెందిన ప్రముఖులు గణేషుల నరసింహారావు, పుష్పావతి మనవరాలు వర్షిక ఓణిల అలంకరణ వేడుకలో ఖమ్మం జిల్లా తెరాస నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండలం నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తి, దుండేటి వీరారెడ్డి, గణేషుల రవి, అనుమోలు బుద్ధిసాగర్ ,పాశంకులపాటి లక్ష్మి నారాయణ, తుమ్మలపల్లి రమేష్, చెన్నూరు రామకృష్ణ,కాటేపల్లి కిరణ్ కుమార్, ఏనుగు సత్యం బాబు, ఆళ్లకుంట నరసింహారావు, పొట్రూ శ్రీనివాస్ రావు, దొడ్డా రామకృష్ణ, కొమ్మినేని ప్రభాకర్, తూము నరసింహారావు, పొట్రూ దర్గయ్య, భాణావత్ నరసింహారావు, భాణావత్ నాగేశ్వరావు, దేవరపల్లి శ్రీనివాస్ రావు, లచ్చిరెడ్డి, కుర్నవెల్లి వెంకటేశ్వర రెడ్డి, బండారిపల్లి రాము, కేశవపురం వెంకటేశ్వర రావు,ఉబ్బన శ్రీను, బత్తుల రాము, ప్రహ్లాద్ పాల్గొన్నారు.

# కప్పపహాడ్ గ్రామంలో ఘనంగా శ్రీశ్రీశ్రీ బీరప్ప జాతర



ఇబ్రహీంపట్నం జూన్ 20 ప్రజాపాలన ప్రతినిధి: ఇబ్రహీంపట్నం మండలంలోని కప్పాపహాడ్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ బీరప్ప కామరాతి దేవి కళ్యాణ మహోత్సవానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే, టీఆర్ఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి , టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి . ఈ కార్యక్రమంలో పాల్గొన్న తుర్కయంజాల్ వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ కొత్త కురుమ సత్తయ్య, సర్పంచ్ శ్యామల హంస ఉప సర్పంచ్ ముస్నీర్. టిఆర్ఎస్వి నీట్టు జగదీష్ యాదవ్, మండల పార్టీ అధ్యక్షుడు చిలుక రాములు, ఎల్ఐసి శ్రీనివాస్ రెడ్డి, నిర్వహణ ఆలయ కమిటీ అధ్యక్షులు కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## 'విక్రమ్' ట్రైలర్ లో టాలీవుడ్ స్టార్ హీరోస్.. అదేలా?



యూనివర్సల్ స్టార్ కమల్ హాసన్ నటించిన యాక్షన్ థ్రిల్లర్ 'విక్రమ్'. దాదాపు నాలుగేళ్ల విరామం తరువాత కమల్ నుంచి వచ్చిన చిత్రమిది. రాజకీయాల్లోకి ప్రవేశించిన నేపథ్యంలో ఆయన గత కొన్నేళ్లుగా సినిమాలకు దూరంగా వుంటూ వస్తున్నారు. నాలుగేళ్ల విరామం తరువాత పవర్ ఫుల్ యాక్షన్ ఎంటర్ టైనర్ గా తెరకెక్కిన 'విక్రమ్' మూవీతో ప్రేక్షకుల ముందుకొచ్చారు. యంగ్ టాలెంటెడ్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ డైరెక్ట్ చేసిన ఈ మూవీ ఊహలకు అందని స్థాయిలో వసూళ్ల వర్షం కురిపిస్తూ విజయవంతంగా ప్రదర్శింపబడుతోంది. వరల్డ్ వైడ్ గా భారీ స్థాయిలో విడుదలైన ఈ మూవీ కేవలం రెండు వారాల్లోనే రూ. 300 కోట్ల మైలు రాయిని దాటి సంచలనం సృష్టించింది. విజయ్ సేతుపతి ఫహద్ ఫాజిల్ నరేన్ కీలక పాత్రల్లో నటించిన ఈ మూవీ యాక్షన్ చిత్రాల్లో సరికొత్త ఒరవడికి శ్రీకారం చేడుతూ భారీ వసూళ్ల దిశగా పయనిస్తోంది. కమల్ కు హిట్ లభిస్తే చాలనుకుంటే ఈ మూవీ ఆయనకు ఊహించని విధంగా బ్లాక్ బస్టర్ హిట్ ని అందించింది. దీంతో కమల్ చెప్పలేని ఆనందంలో మునిగితేలుతున్నారు. ఈ స్థాయి విజయాన్ని ఈ మూవీ అందిస్తుందని ఊహించని కమల్ తన ఆనందాన్ని బహుమతుల రూపం లో వ్యక్తం చేయడం విశేషం. దర్శకుడు లోకేష్ కనగరాజ్ కు లాస్ట్ లీ కార్ చిన్న గెస్ట్ క్యారెక్టర్ లో నటించిన హీరో సూర్యకు రోలెక్స్ వాచ్ డైరెక్షన్ టీమ్ మెంబర్స్ కి ప్రత్యేకంగా బైక్ లు.. స్పెషల్ డిన్నర్ పార్టీ ఇస్తూ వార్తల్లో నిలిచారు. ఇదిలా వుంటే ఈ మూవీ కమల్ విజయ్ సేతుపతి ఫహద్ నరేన్ లు కాకుండా మన టాలీవుడ్ స్టార్స్ చేసి వుంటే ఎలా వుంటుంది? అందులో క్రేజీ హీరోలైన సూపర్ స్టార్ మహేష్ బాబు పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ యంగ్ టైగర్ ఎన్టీఆర్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ చేసి వుంటే ఎలా వుంటుంది? అనే గమ్మత్తైన ఊహతో 'విక్రమ్' ట్రైలర్ లో ఈ నలుగురు టాలీవుడ్ స్టార్లని కలిపి కట్ చేసిన ఓ వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్ గా మారింది. మహేష్ బాబు నటించిన 'సరిలేరు నీకెవ్వరు' సీన్స్ తో ట్రైలర్ ని మొదలు పెట్టాడు. ఆ తరువాత సాహో విజువల్స్ అరవింద సమేత లోని ఫైట్ సీక్వెన్స్...సాహో క్లైమాక్స్ ఛేజ్ ... మధ్య మధ్యలో విక్రమ్ విజువల్స్ డైలాగ్స్ ని కంటిన్యూ చేస్తూ ఈ నలుగురు స్టార్స్ తో 'విక్రమ్' ని చేస్తే ఎలా వుంటుందో షాంపిల్ చూపించారు. మెయిన్ లీడ్ లలో సూపర్ స్టార్ మహేష్ ని ఆ తరువాత క్యారెక్టర్ లో ప్రభాస్ ఎన్టీఆర్ లని చూపించి ఈ ముగ్గురు వున్న సినిమాలో మెరుపులాంటి గెస్ట్ పాత్రలో బన్నీ నటిస్తే ఎలా వుంటుందని చూపించిన తీరు ఎక్స్ ట్రార్డినరీగా వుంది. ప్రస్తుతం ఈ ట్రైలర్ పర్ ఫెక్ట్ గా కుదరడంతో నెట్టింట వైరల్ గా మారింది. 'విక్రమ్' మూవీలో టాలీవుడ్ స్టార్ హీరోస్.. నటించారా? అదేలా? అని అంతా ఆశ్యర్యంగా చూస్తున్నారు. ఇది ఫ్యాన్ మేడ్ ట్రైలర్ అని తెలిసి ఈ ముగ్గురు కలిసి ఓ సినిమాలో నటిస్తే చూడాలని వుందని చాలా మంది నెటిజన్ లు కోరుకుంటున్నారు.

## పాకిస్థాన్ రెస్టారెంట్ ముందు అలియా భట్




ఆర్ఆర్ఆర్ సినిమా ద్వారా తన స్థాయిని మరో రేంజ్ కు పెంచుకున్న ఆలియాభట్ అంతకు ముందు వచ్చిన గంగుభాయ్ ఖతీయవాడి సినిమాతో కూడా మంచి సక్సెస్ సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. ఆ సినిమాలో మొదటిసారి ఒక వేశ్య పాత్రలో కనిపించింది. ముంబై రెడ్ లైట్ ఏరియాకు చెందిన రియల్ లైఫ్ క్యారెక్టర్ గంగుభాయ్ పాత్రలో ఆమె నటించిన విధానం విమర్శకుల ప్రశంసలను అందుకుంది. అయితే ఆ సినిమాలోని ఒక సన్నివేశాన్ని ఉపయోగించుకుని ఇటీవల పాకిస్తాన్ రెస్టారెంట్ డిజైన్ చేసిన యాడ్ పై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సోషల్ మీడియాలో ప్రస్తుతం ఆ కమర్షియల్ ప్రకటనపై ట్రోల్స్ కూడా మొదలయ్యాయి. గంగుభాయ్ ఖతీయవాడి సినిమాలో ఒక సన్నివేశంలో అలియా భట్ తన రూమ్ బయట నిలబడి వేశ్యగా దారిన పోయే వారిని పిలుచుకుంటూ ఉంటుంది. ఆ సన్నివేశం మొత్తం సినిమా లోనే చాలా హైలెట్ గా నిలిచింది. అంతే కాకుండా చాలా ఎమోషనల్ గా కూడా అనిపించింది అని కొంతమంది సినీ ప్రముఖులు స్పందించారు. వేశ్య పాత్రను చాలా ఎమోషనల్ గా హైలెట్ చేసిన అలియా క్రిటిక్స్ నుంచి కూడా పాజిటివ్ కామెంట్స్ అందుకుంది. అయితే అలాంటి సన్నివేశాన్ని ఉపయోగించుకుని ఇటీవల పాకిస్థాన్ కు చెందిన ఓ రెస్టారెంట్ ఒక ఆఫర్ ను ప్రకటిస్తూ ఆలియా భట్ ను హైలెట్ చేశారు. సోమవారం రోజు పురుషులకు ప్రత్యేకంగా ఆఫర్ ఉంది అంటూ అలియా పిలుస్తున్నట్లు గా ఆ కమర్షియల్ యాడ్ ను చూపించారు. దీంతో ఇలాంటి పిచ్చి పనులు తప్ప మరో ఆలోచనలు రావా అని నెటిజన్లు తీవ్ర స్థాయిలో ఆ రెస్టారెంట్ యాజమాన్యం పై విరుచుకుపడుతున్నారు. మరోసారి మీ బుద్ధి పోనిచ్చుకున్నారు కాదు అంటూ.. ఈ విషయంలో మీకు తప్పకుండా సలహాలు కావాలి అంటే సోషల్ మీడియా లో చాలామంది ఉన్నారు అని చివాట్లు పెడుతున్నారు. ఇక అందుకు సంబంధించిన వీడియో అయితే ప్రస్తుతం ఇంటర్నెట్ ప్రపంచంలో వైరల్ గా మారుతోంది.

## 'అంటే..'ఎఫెక్ట్.. దసరాపై గట్టిగా పడనుందా?



న్యాచురల్ స్టార్ నాని నుంచి చాలా కాలం తర్వాత వచ్చిన ఔట్ అండ్ ఔట్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ 'అంటే..సుందరానికీ!'. యంగ్ డైరెక్టర్ వివేక్ ఆత్రేయ తెరకెక్కించిన ఈ చిత్రంలో నజ్రియా నజీమ్ హీరోయిన్ గా నటించింది. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ పై నవీన్ యెర్నేని వై. రవిశంకర్ ఈ మూవీని నిర్మించగా.. వివేక్ సాగర్ స్వరాలు అందించారు. భారీ అంచనాల నడుమ జూన్ 10న విడుదలైన ఈ చిత్రం పాజిటివ్ టాక్ ను సొంతం చేసుకుంది. కానీ బాక్సాఫీస్ వద్ద కలెక్షన్స్ మాత్రం అంతంత మాత్రంగానే ఉన్నాయి. వీకెండ్ వరకు మంచి ఫ్లో చూపించిన ఈ చిత్రం.. వర్కింగ్ డేస్ లోకి అడుగు పెట్టగానే వీక్ అయిపోయింది. రూ. 31 కోట్ల బ్రేక్ ఈవెన్ టార్గెట్ తో బరిలోకి దిగిన ఈ మూవీ.. ఇప్పటి వరకు రూ. 18.91 కోట్ల రేంజ్ లో షేర్ ను రాబట్టింది. టార్గెట్ ను రీచ్ అవ్వాలంటే భారీ గ్రోత్ ని చూపించాల్సిన అవసరం ఉన్నప్పటికీ ఆ పరిస్థితి కనిపించడం లేదు. దీంతో నాని ఖాతాలో మరో ఫ్లాప్ ఖాయమని అంటున్నారు. ఇదిలా ఉంటే.. 'అంటే..సుందరానికీ!' ఎఫెక్ట్ నాని తదుపరి చిత్రమైన 'దసరా'పై గట్టిగా పడనుందంటూ తాజాగా ఓ టాక్ బయటకు వచ్చింది. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో కీర్తి సురేశ్ హీరోయిన్ నటిస్తోంది. సముద్ర ఖని జరీనా వాహెబ్ సాయి కుమార్ తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. తెలంగాణలోని సింగరేణి ఓపెన్ కాస్ట్ నేపథ్యంలో రూపుదిద్దుకుంటున్న ఈ మూవీలో నాని తన గత చిత్రాలకు పూర్తి భిన్నంగా ఊర మాస్ పాత్రలో కనిపించబోతున్నాడు. మరియు తొలిసారి పూర్తి తెలంగాణ యాసలో మాట్లాడబోతున్నాడు. ఎస్ ఎల్ వీ సినిమాస్ బ్యానర్ పై సుధాకర్ చెరుకూరి హై బడ్జెట్ తో పాన్ ఇండియా స్థాయిలో ఈ చిత్రం నిర్మిస్తున్నారు. అయితే నాని నటించిన తాజా చిత్రం 'అంటే..సుందరానికీ' బాక్సాఫీస్ వద్ద బోల్తా పడటంతో.. 'దసరా' మేకర్స్ ఆలోచనలో పడ్డారట. సినిమా బడ్జెట్ లో ఓ ఇరవై శాతం తగ్గిస్తే మంచిదని నిర్మాతలు భావిస్తున్నట్లు టాక్ నడుస్తోంది. నిజానికి 'దసరా' నాని కెరీర్ లోనే భారీ బడ్జెట్ తో తెరకెక్కుతోన్న సినిమా. కానీ 'అంటే..' ఫ్లాప్ దిశగా దూసుకుపోతుండటంతో.. నాని మార్కెట్ డల్ అయ్యే అవకాశాలు ఎంతైనా ఉన్నాయి. అందుకే 'దసరా' బడ్జెట్ కు కోత వేయాలని మేకర్స్ నిర్ణయించుకున్నట్లు నెట్టింట ప్రచారం జరుగుతోంది.

## రామ్ చరణ్' సినిమాలో స్టార్ హీరో తల్లి ?



మెగా పవర్ స్టార్ 'రామ్ చరణ్ తేజ్' విజువల్ ఇంద్రజాలికుడు శంకర్ కాంబినేషన్ లో రాబోతున్న పాన్ ఇండియా సినిమా గురించి తాజాగా ఒక ఇంట్రెస్టింగ్ అప్ డేట్ వినిపిస్తోంది. పక్కా పొలిటికల్ బ్యాక్ డ్రాప్ తో రాబోతున్న ఈ సినిమాలో ఒక ముఖ్య పాత్ర ఉంది. ఈ పాత్రలో స్టార్ హీరో రణబీర్ కపూర్ తల్లి 'నీతూ కపూర్' నటించబోతుందని తెలుస్తోంది. ఆమెది పవర్ ఫుల్ రాజకీయ నాయకురాలి పాత్ర అట. ఈ సినిమాలో కియారా అద్వానీని హీరోయిన్ గా నటిస్తోంది. భారీ బడ్జెట్ రాబోతున్న ఈ భారీ సినిమాలో మరో బాలీవుడ్ స్టార్ హీరో కూడా నటిస్తున్నారని తెలుస్తోంది. ఈ చిత్రంలో 20 నిమిషాల నిడివి కలిగిన ఓ పవర్ ఫుల్ పాత్ర ఉందట. ఇక సహజంగానే తన సినిమాల్లో హీరోల్ని డిఫరెంట్ గెటప్స్ అండ్ మేకప్స్ తో చూపించే ఆనవాయితీ ఉన్న శంకర్, ఈ భారీ సినిమాలో రామ్ చరణ్ ను కూడా చాల వినూత్నంగా చూపించబోతున్నాడట.

## నేను ఆ మాట చెప్పడంతో పవన్ షాకయ్యారు: అడివి శేష్



ఎలాంటి సినిమా నేపథ్యం లేకుండా ఇండస్ట్రీలో హీరో స్థాయి వరకూ రావడం .. ఆ స్థానాన్ని నిలబెట్టుకోవడం సాధ్యం కాదనే టాక్ ఉంది. కానీ చిరంజీవి .. రవితేజ .. శ్రీకాంత్ .. నాని వంటివారు టాలెంట్ ముఖ్యమనే విషయాన్ని నిరూపించారు. తాజాగా అలాంటివారి జాబితాలో అడివి శేషు కూడా చేరిపోయాడు. చిన్న చిన్న వేషాల నుంచి హీరో వేషాల వరకూ వెళ్లిన అడివి శేష్ ఆ తరువాత 'క్షణం ' .. 'గూఢచారి' .. ' ఎవరు' సినిమాలతో హీరోగా తనకంటూ ఒక ప్రత్యేకమైన క్రేజ్ ను తెచ్చుకున్నాడు. తాజాగా 'ఓపెన్ హార్ట్ విత్ ఆర్కే'లో ఆయన పాల్గొన్నాడు. ఈ ఇంటర్వ్యూలో అడివి శేష్ మాట్లాడుతూ .. "నేను పుట్టింది ఇక్కడే .. పెరిగిందంతా అమెరికాలో. అయితే తెలుగు నేలను గానీ .. తెలుగు భాషను గాని నేను మరిచిపోలేదు. మా నాన్నగారికి సినిమాల్లోకి రావాలని ఉండేది .. కానీ కాలం అందుకు సహకరించలేదు. ఇక నాకు హీరోను కావాలని ఉండేది .. తెలుగు సినిమాలపై శ్రద్ధ పెరుగుతూ వచ్చింది. నేను దాచుకున్న డబ్బుతో 'కర్మ' అనే ఒక సినిమా చేశాను. ఆ సినిమా తెలుగులో అసలు ఆడలేదుగానీ స్పానిష్ అనువాద హక్కులు అమ్మడం వలన 60 శాతం డబ్బులు వచ్చాయి. తెరపై నటుడు ఆ పాత్రకి తగినట్టుగా కనిపించాలనేది నా ఉద్దేశం .. అందువల్లనే 84 కేజీలు ఉన్న నేను 'మేజర్' సినిమా కోసం 73 కేజీలకు వచ్చేశాను. నేను బాలీవుడ్ ఆర్టిస్ట్ లా ఉంటాననీ .. విలన్ రోల్స్ చేస్తే బాగుంటుందని దిల్ రాజు అన్నారు. అందువలన ఆరంభంలో ఆ తరహా పాత్రలు చేయవలసి వచ్చింది. ఇక పవన్ కల్యాణ్ గారు నేను హిందీ ఆర్టిస్ట్ ను అనుకుని నాతో హిందీలో మాట్లాడేవారు. నేను తెలుగువాడినని చెప్పడంతో ఆయన ఆశ్చర్యపోయారు. ఇప్పటికీ చాలామంది అదే భావనలో ఉన్నారు. ఫారిన్ లో ఉన్నప్పుడు ఒక పంజాబీ అమ్మాయిని ప్రేమించాను. నా పుట్టినరోజునే ఆమె పెళ్లి జరిగింది. ఆ తరువాత భయమో .. ఇబ్బందో తెలియదుగానీ పెళ్లిపై అంతగా ఆసక్తి లేకుండా పోయింది. ఇప్పుడు నా పెళ్లిని గురించి కాకుండా నా కెరియర్ ను గురించి ఆలోచిస్తున్నాను. 'గూఢచారి 2' .. 'హిట్ 2'తో పాటు మరో మూడు ప్రాజెక్టులు చేయవలసి ఉంది. ఈ ఐదు సినిమాలు కూడా విభిన్నమైన కంటెంట్ తో రూపొందనున్నాయి. ఎలాంటి నేపథ్యం లేకపోయినా నా ప్రవర్తన నన్ను ఇండస్ట్రీలో నిలబెడుతుందని భావిస్తున్నాను" అంటూ చెప్పుకొచ్చాడు.

## విరాటపర్వం అక్కడ కూడా ఇదే పరిస్థితి



రానా.. సాయి పల్లవి జంటగా నటించిన విరాటపర్వం సినిమా తాజాగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. పాజిటివ్ రివ్యూలు వచ్చిన ఈ సినిమా ఖచ్చితంగా అన్ని ఏరియాల్లో బ్రేక్ ఈవెన్ సాధ్యం అనుకున్నారు. కాని అనూహ్యంగా సినిమాకు వసూళ్లు మరీ తక్కువగా వస్తున్నాయి. సాయి పల్లవి మరియు రానా ల కాంబో కు మంచి స్పందన వచ్చినా కూడా వసూళ్లు మాత్రం అంతంత మాత్రంగానే ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల్లో అత్యంత తక్కువ వసూళ్లు నమోదు అవుతున్నట్లుగా ఇప్పటికే బాక్సాఫీస్ రిపోర్ట్ లు అందుతున్నాయి. ఇక ఓవర్సీస్ లో కూడా పరిస్థితి అలాగే ఉందని తెలుస్తోంది. విరాటపర్వంకు ముందు విడుదల అయిన అంటే సుందరానికి సినిమా మిలియన్ డాలర్లను వసూళ్లు చేయడం జరిగింది. నాని సినిమాకు యావరేజ్ టాక్ వచ్చినా కూడా భారీగానే వసూళ్లు నమోదు అయ్యారు. విరాటపర్వం తెలుగు రాష్ట్రాల్లో వసూళ్లు పెద్దగా రాబట్టలేక పోయినా కూడా ఖచ్చితంగా ఓవర్సీస్ లో సాయి పల్లవి వల్ల లేదంటే సినిమా కు వచ్చిన రివ్యూల వల్ల మంచి వసూళ్లు నమోదు అవుతాయనే అభిప్రాయం వ్యక్తం అయ్యింది. కాని అక్కడ కూడా వసూళ్ల విషయం లో తీవ్రంగా నిరాశ తప్పలేదు. రానా మరియు సాయి పల్లవి ల నటనకు పాజిటివ్ మార్కులు పడ్డా వసూళ్లు మాత్రం చాలా నెగటివ్ గా ఉన్నాయి. మొదటి నాలుగు రోజుల్లో యూఎస్ లో వచ్చిన వసూళ్ల లెక్కలు చూస్తే బ్రేక్ ఈవెన్ కు చాలా దూరం లో ఉండి పోయే అవకాశాలు కనిపిస్తున్నాయి. సాయి పల్లవి ఇమేజ్ మరియు ఆమె కు ఉన్న లేడీ పవర్ స్టార్ ట్యాగ్ థియేటర్ కు జనాలను రప్పించడంలో ఘోరంగా విఫలం అయ్యింది అంటూ కామెంట్స్ వస్తున్నాయి.


స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

PAY BACK TO SOCIETY SNEHA CLUB — SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com


Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989